


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
నవంబర్ 17, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## ముంబైని దోచుకోవడానికే మోడీ వస్తుండు..

**మహారాష్ట్రలో బీజేపీకి చోటు లేదు**

**తెలంగాణ ప్రభుత్వంపై మోడీ తప్పుడు ప్రచారం చేస్తున్నారు**

**మహారాష్ట్రలో తెలంగాణ సీఎం రేవంత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం**



ముంబై: బీజేపీ, ప్రధాని మోడీపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విమర్శల వర్షం కురిపించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం (నవంబర్ 16) రాజురాలో సీఎం రేవంత్ ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముంబైని దోచుకోవడానికే ప్రధాని మోడీ వస్తున్నాడని.. మహారాష్ట్రలో బీజేపీకి చోటు లేదని హాట్ కామెంట్స్ చేశారు. ఎంవీఏ కూటమికి వెన్నుపోటు పొడిచిన ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ లాంటి వెన్నుపోటుదారులకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఓటర్లకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వంపై

(మిగతా 2వ పేజీలో)



## చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్నుమూత

**14న గుండె సంబంధ సమస్యతో ఆస్పత్రికి.. అక్కడే చికిత్స పొందుతూ తుదిశ్వాస**

ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు(72) శనివారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఈ నెల 14న హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. రెండు రోజులుగా ఆరోగ్యం విషమించడంతో వైద్యులు

(మిగతా 2వ పేజీలో)

## 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నాం: చంద్రబాబు

**3 పార్టీలను పవన్ కల్యాణ్ కలిపారన్న చంద్రబాబు**

**ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని ఊహించాం**

**కూటమి సుదీర్ఘకాలం కొనసాగుతుందన్న చంద్రబాబు**

ప్రధాని మోదీ తమ నాయకుడని, ఆయన నాయకత్వంలో తామంతా ముందుకు సాగుతామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత నెలలో హర్యానా సీఎం ప్రమాణస్వీకారం జరిగిన తర్వాత ఎన్డీయే కూటమి సీఎంలతో మోదీ భేటీ అయ్యారని... ఆ సమావేశం నాలుగు గంటల సేపు కొనసాగిందని చంద్రబాబు తెలిపారు. 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం కావాలని ఆ సమావేశంలో మోదీ అందరి

(మిగతా 2వ పేజీలో)





## ఆ కంపెనీల అనుమతులను రద్దు చేస్తాం: తుమ్మల

పామాయిల్ కంపెనీల పురోగతిపై మంత్రి సమీక్ష

పురోగతిని చూపించకుంటే అనుమతి రద్దు చేసి ఆయిల్ ఫెడ్‌కు అప్పగిస్తామని వెల్లడి

ప్రతి కంపెనీ కూడా నర్సరీని కలిగి ఉండాలని ఆదేశాలు



## రేవంత్ సవాల్‌పై 'బీజేపీ మూసీ నిద్ర'... అంబర్‌పేటలో కిషన్‌రెడ్డి బస

సాయంత్రం 4 గంటల నుంచి ఉదయం 9 వరకు బస

20 మంది బీజేపీ నేతలు వివిధ ప్రాంతాల్లో బస

అక్కడే రాత్రి భోజనం, నిద్ర, మరుసటి రోజు అల్పాహారం



## జో బైడెన్‌లాగే ప్రధాని మోదీకి మతిపోయినట్లుంది: రాహుల్

## కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవాళ్లే ఫినిష్ అయ్యారు: కేటీఆర్



హైదరాబాద్: మూసీ పేరుతో సంపాదించిన డబ్బుల మూటలను ఢిల్లీకి తరలించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అలాగే, మూసీమే లూటో.. ఢిల్లీలో బాటో.. రేవంత్ బాసులు ఢిల్లీలో ఉన్నారు కాబట్టి.. వాళ్లకు డబ్బులు పంపిస్తారు అని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'బీఆర్ఎస్ వల్లే మూసీ పాడైపోయినట్లు రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారు. మూసీ ప్రక్షాళన కోసం లక్షా యాభై వేల కోట్లు కేటాయించారు దేని కోసం?. ఎవరి కోసం లక్షా యాభై వేల కోట్లు?. బఫర్ జోన్‌లో పర్మిషన్లు ఇచ్చి.. మీరే ప్రాపర్టీ ట్యాక్స్ కట్టించుకున్నారు. ఇప్పుడు ఇక్కడ ఇళ్లు కూలగొట్టి మాల్స్‌కు ఇస్తామంటున్నారు. మూసీమే లూటో.. ఢిల్లీలో బాటో.. రేవంత్ బాసులు ఢిల్లీలో ఉన్నారు కాబట్టి.. వాళ్లకు డబ్బులు పంపిస్తారు అని తీవ్ర ఆరోపణలు చేశారు. అలాగే, పార్టీ మారిన ఎమ్మెల్యే రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నట్లే!. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవాళ్లే ఫినిష్ అయ్యారు. కేసీఆర్ తెలంగాణ కోసం కొట్లాడకపోతే రేవంత్ రెడ్డి అనే వ్యక్తి ఈరోజు ముఖ్యమంత్రి

(మిగతా 2వ పేజీలో)

## నేను మహారాష్ట్ర వచ్చింది ఓట్లు అడిగేందుకు కాదు: పవన్ కల్యాణ్



**మహారాష్ట్రలో నవంబరు 20న అసెంబ్లీ ఎన్నికలు**

**ఎన్డీయే అభ్యర్థుల తరఫున పవన్ కల్యాణ్ ప్రచారం**

**నేడు డెగ్లూరు సభకు హాజరు**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ నేడు మహారాష్ట్రలో ఎన్డీయే అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మహారాష్ట్రలోని డెగ్లూరులో జరిగిన ఎన్నికల సభలో పవన్ కల్యాణ్ మరాఠీలో ప్రసంగించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి. జై భవానీ, జై శివాజీ, జై మహారాష్ట్ర అంటూ ప్రసంగం ప్రారంభించారు. తాను మరాఠీలో ప్రసంగిస్తానని, ఏవైనా తప్పులు ఉంటే క్షమించాలని కోరారు. ఇది ఛత్రపతి శివాజీ పరిపాలించిన భూమి, ఇది ఆయన నడిచిన నేల, ఇంతటి వీరత్వం కలిగిన గడ్డ మహారాష్ట్ర... మరాఠా ప్రజలందరికీ నా

(మిగతా 2వ పేజీలో)

# రమణి బయో కాంపోస్టికా పరిశ్రమను ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 16 : పిల్లలకు ఆస్తుల కంటే ముందు ఆరోగ్యం అనే భాగ్యాన్ని అందించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కోరారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని హరిత పారిశ్రామిక పార్కులో రమణి డాక్టర్ ప్రసాద్ లు నెలకొల్పిన "రమణి బయో కాంపోస్టికా" పరిశ్రమను ఆయన ప్రారంభించారు. పరిశ్రమ సైన్ బోర్డును టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మొక్కజొన్న పొట్టు నుంచి సంచులు తయారు చేసే యంత్రాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అరికపూడి గాంధీ మాట్లాడుతూ, నిత్యం ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ మూలంగా ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. మనం వాడుకొని పారవేసిన ప్లాస్టిక్ సంచులు భూమిలో కరిగేందుకు ఎనిమిది వందల సంవత్సరాలు పడుతుందని, పర్యావరణానికి ఎంతో నష్టం జరుగుతుందని తెలిపారు. ఈ పరిశ్రమలో మొక్కజొన్న పొట్టుతో తయారయ్యే బయోడిగ్రేడబుల్ సంచులు భూమిలో 90 రోజుల్లోనే కరిగిపోతాయని పర్యావరణానికి పశువులకు ఇలాంటి నష్టం జరగదని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అంచలంచలుగా ప్లాస్టిక్ ను గుట్కాను గంజాయిని పూర్తిగా నిషేధించాలని దీనికి యువత నడుంబిగించాలని కోరారు. వ్యాపారం కోసం కాకుండా సమాజానికి తమ వంతు సహాయం చేసేందుకు బయోడేబుల్ సంచుల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేసిన రమణి డాక్టర్ ప్రసాద్ దంపతులను ఆయన అభినందించారు. తల్లి లాంటి భూమాతను కాపాడుకోవాలి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే భూమి తల్లి లాంటిదని, భూమాతను కాపాడుకునేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని వాడుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ప్లాస్టిక్ లేని కాలంలో పూర్వీకులు కాలుష్యం లేకుండా రోగాలు లేకుండా ఆరోగ్యంగా జీవించారని గుర్తు చేశారు. నేడు పాలు నూనె గాలి మట్టి కలుషితమయ్యాయని ఆసుపత్రికి బస్టాండ్ లో మాదిరిగా కుప్పలు కుప్పలుగా రోగులు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీలు విడుదల చేసే కాలుష్యంతో మూసి మురికితో ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. పర్యావరణానికి ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే విధంగా రమణి బయో కాంపోస్టికా పరిశ్రమలో సంచులు తయారు చేయడానికి అయినా అభినందించారు. ఈ సంచులను, పర్యావరణ అనుకూల పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు తన సహకారం అందిస్తానని ప్రకటించారు.

**ప్లాస్టిక్ ఊబిలో కూరుకు పోతున్నాం.**

టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రజలు ప్లాస్టిక్ ఊబిలో కూరుకుపోతున్నారని, మన చేజేతులా ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని నాశనం చేసుకుంటున్నా మని టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. వాడి పడవేసిన ప్లాస్టిక్ భూమిలో కరగనందువల్ల పంటలు పండడం లేదని, ప్లాస్టిక్ సంచుల్లో మూటగట్టి పడవేసిన ఆహారాన్ని తిని ఆవులు పశువులు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ సంచులకు బదులు భూమిలో నీళ్లలో కరిగిపోయే బయో డీ గ్రేడబుల్ సంచులను ప్రతి ఒక్కరు వాడి ప్రోత్సహించాలని ఆమె కోరారు. ఇలాంటి పరిశ్రమల అభివృద్ధికి టీజీఐఐసీ ద్వారా సహకారం అందిస్తామని ప్రకటించారు. ప్రముఖుల సందేశాలుటిఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కే. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,దండు మల్కాపురంలోని హరిత పారిశ్రామిక వాడలో రమణి బయో కాంపోస్టికా తరహాలో పర్యావరణ అనుకూలమైన 589 పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని చెప్పారు. పారిశ్రామిక వాడల అభివృద్ధికి ప్రజలు ప్రభుత్వాలు సహకారం అందించాలని కోరారు.కోవి" జాతీయ అధ్యక్షురాలు లలితా మాట్లాడుతూ, తమ సంస్థ ఆధ్వర్యంలో 1990 నుంచి ప్లాస్టిక్ నిషేధానికి ఎంతో కృషి చేస్తున్నామని చెప్పారు. రమణి బయో కంపోస్టికా పరిశ్రమ సమాజానికి ఎంతో ఉపయోగకరమైందని శుభాకాంక్షలు తెలిపారు. విజేత సూపర్ మార్కెట్స్ ఎండి జగన్మోహన్రావు మాట్లాడుతూ, ఈ పరిశ్రమలో ఉత్పత్తి చేసే సంచులు అన్నింటిని తమ విజేత సూపర్ మార్కెట్లలో వినియోగిస్తామని ప్రకటించారు. చౌటుప్పల్ పురపాలిక చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ, ప్లాస్టిక్ సంచులకు బదులుగా బయోడేబుల్ సంచులు వాడేందుకు తమ పురపాలిక పరిధిలో కృషి చేస్తామని తెలిపారు. శాస్త్రవేత్తకు సన్మానం ప్లాస్టిక్ సంచుల వలన ప్రజలకు పర్యావరణానికి కలుగుతున్న నష్టాన్ని నివారించేందుకు పర్యావరణ అనుకూలమైన సంచులను మొక్కజొన్న పొట్టు నుంచి తయారు చేసే టెక్నాలజీని కనిపెట్టిన డిఆర్డిఓ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వీర బ్రహ్మం ను ఎమ్మెల్యేలు అరికపూడి గాంధీ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ టెక్నాలజీని డిఆర్డిఓ ద్వారా పారిశ్రామికవేత్తలకు ఉచితంగా అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు మేలు జరగాలని ఈ పరిశ్రమ పెట్టాం రమణి, డాక్టర్ ప్రసాద్ రమణి బయో కాంపోస్టికా పరిశ్రమ వ్యవస్థాపకులు. వ్యాపార దృష్టితో కాకుండా ప్రజలకు పర్యావరణానికి మేలు చేసేందుకు పలువురికి ఉపాధి కల్పించేందుకు మల్కాపురంలోని హరిత పారిశ్రామిక పార్కులో రూ. పది కోట్ల పెట్టుబడితో పరిశ్రమను ప్రారంభించామని తెలిపారు. ప్లాస్టిక్ ను నిషేధించాలని సంకల్పం తీసుకునే గ్రామాలకు తమ పరిశ్రమలో ఉత్పత్తి చేసే బయో కాంపోస్టికా సంచులను తక్కువ ధరకే అందిస్తామని ప్రకటించారు. ప్లాస్టిక్ ను ప్రజల నుంచి దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.

# జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సలీమా




కాప్రా,వార్త మిర్రర్,నవంబర్16: రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ ఎస్ కే సలీమా డిమాండ్ చేశారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మల్కాజిగిరి నియోజక వర్గం స్థాయి మొదటి సమావేశం నిర్వహించారు.మల్కాజిగిరి సర్కిల్ సీనియర్ జర్నలిస్ట్ సబ్బ రాజేందర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి ఎస్ కే సలీమా,జాతీయ కౌన్సిల్ సభ్యులు పద్మారెడ్డి,ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి హరి ప్రసాద్, పటేల్ నర్సింహా,యాపురపు రవి,కుత్బుల్లాపూర్ టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అతిథులుగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం,భద్రత,ఆత్మగౌరం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పనిచేస్తున్నదన్నారు.అనేక పోరాటాలకు నాయకత్వం వహించి సమస్యల పరిష్కారం కోసం ఫెడరేషన్ కృషి చేసింది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సలీమా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.అడుక్కుంటే హక్కులు రావని పోరాటాల తోనే సాధించగలమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.మల్కాజిగిరి నియోజకవర్గం పరిధి జర్నలిస్టుల ఐక్యత సంక్షేమ సమస్యల పై పలువురు నాయకులు మాట్లాడారు. అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ నియోజక వర్గ స్థాయి కార్యవర్గం,కమిటీ ఎన్నిక జరిగింది.అధ్యక్షుడు పబ్బు మల్లేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి సత్య,కోశాధికారి సబ్బ రాజేందర్,ఉపాధ్యక్షులుగా సాంబ శివారెడ్డి, సుధాకర్, సహాయ కార్యదర్శులుగా వినోద్,గుంటి సహదేవ్, దీపక్ లను ఎన్నుకోగా కమిటీ సభ్యులుగా తుపాకుల రమేష్,దుర్గాప్రసాద్,రాజు గౌడ్,కప్పల ప్రశాంత్, ఎల్లగౌడ్,మహేందర్ యాదవ్ లను ఎన్నుకున్నారు.

# దేవరకొండ పట్టణంలో పట్టపగలే దొంగల బీభత్సం

## అయ్యప్పనగర్‌లో 2 లక్షల నగదు

## 30 తులాల వెండి, తులం నర బంగారం చోరీ



దేవరకొండ నవంబర్ 16 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో ఇళ్లలో దొంగతనాలతో పట్టణవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప నగర్ లో శనివారం నాడు మునుకుంట్ల విష్ణువర్ధన్ రెడ్డి ఇంట్లో దొంగలు చొరబడి విలువైన వస్తువులను నగదును ఎత్తుకెళ్లారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం నాడు యధావిధిగా మధ్యాహ్నం సమయంలో గ్రామానికి వెళ్లి అక్కడ పనులు చూసుకొని సాయంత్రం ఐదు గంటల సమయంలో పట్టణంలోని ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉండడంతో అది గమనించిన బాధితులు విష్ణువర్ధన్ రెడ్డి ఇంటి లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని వస్తువులన్నీ చిందరవందరగా ఉండడంతో వెంటనే దేవరకొండ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో దేవరకొండ పోలీసులు అక్కడి చేరుకొని ఇంట్లోని వస్తువులను పరిశీలించారు.ఇంట్లో దొంగలు ఎత్తుకెళ్లిన వాటిలో రెండు లక్షల రూపాయల నగదు 30 తులాల వెండి తులంనర బంగారు ఉంగరాలు పోయినట్లు మునుకుంట్ల విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు దేవరకొండ ఎస్సై అజ్మీరా రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.కాలనీలో పలు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు పోలీసు వారు తెలిపారు. ఈ విషయమై కాలనీవాసులు దేవరకొండ పోలీస్ వారు కాలనీలలో మరింత గస్తీ పెంచాలని పట్టణంలో వరుస దొంగతనాలతో ఇంటికి తాళం పడిందంటే ప్రతిక్షణం భయపడాల్సి వస్తుందని కాలనీవాసులు తెలిపారు.

# బైడెన్ లాగే మోదీ జ్ఞాపకశక్తి కోల్పోతున్నారని విమర్శలు



ముంబై: కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ శనివారం ప్రధాని నరేంద్ర మోదీపై విరుచుకు పడ్డారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ లాగే ప్రధాని మోదీక జ్ఞాపకశక్తి కోల్పోతున్నారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ మాట్లాడే విషయాలపై మాత్రమే మోదీ తరుచూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ర్యాలీని ఉద్దేశించి రాహుల్‌మాట్లాడుతూ.. బిడెన్ (81) పొరపాటున ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌గా పరిచయం చేసిన సంఘటనను ప్రస్తావించారు. 'ప్రధానిమోదీ ప్రసంగం విన్నట్లు మా సోదరి ప్రియాంక నాతో చెప్పింది. ఆయన ఆ స్పీచ్‌లో కాంగ్రెస్ ఏం మాట్లాడుతుతోందే దానిపైనే మోదీ మాట్లాడుతున్నారు. నాకు తెలిసి ఆయనకు జ్ఞాపకశక్తి తగ్గిపోయిందేమో.. ఉక్రెయిన్ అధ్యక్షుడు వస్తే.. రష్యా అధ్యక్షుడు పుతిన్ వచ్చారని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తప్పుగా అన్నారు. అతను తన జ్ఞాపకశక్తిని కోల్పోయాడు. అలాగే మన ప్రధాని కూడా జ్ఞాపకశక్తిని కోల్పోతున్నారు. గత ఏడాది కాలంగా నా ప్రసంగాల్లో రాజ్యాంగంపై బీజేపీ దాడి చేస్తోందని చెబుతున్నా.. కానీ కాంగ్రెస్ రాజ్యాంగంపై దాడి చేస్తోందని ప్రధాని మోదీ చెబుతున్నారు. దీనిపై ప్రజలు ఆగ్రహిస్తున్నారని తెలిసి ఇప్పుడు ఆయన నేను రాజ్యాంగంపై దాడి చేస్తున్నాను అని అబద్దాలు చెబుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 50 శాతం రిజర్వేషన్ పరిమితిని రద్దు చేస్తామని లోక్‌సభలో కూడా చెప్పాను. కానీ మోదీ ఇప్పటికీ రాహుల్ గాంధీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని చెబుతున్నారు. అందుకే ఆయన జ్ఞాపకశక్తి కోల్పోయారని అనిపిస్తుంది' అని పేర్కొన్నారు. అదే విధంగా దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలని మోదీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## మేడ్చల్ రూరల్ జిల్లా పర్వతాపూర్ మూసి బాధితులతో మూసీ నది నిద్ర చేసిన మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 16... బిజెపి అధిష్టానం పిలుపుమేరకు మూసీ నది నిద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి తార్నాక నుంచి ఆయన బయలుదేరి వెళ్లారు. మూసి బాధిత ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు బస చేసి బాధితులతో కలిసి నిద్రపోయారు. అంతకుముందు మూసీ నదీతీర ప్రాంతాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా రామచంద్రరావు స్థానికులతో మమేకమయ్యాను, అక్కడే ఉండి, మూసి బాధిత కూల్చివేతల్లో నష్టపోయిన వారికి మద్దతు భరోసాను అందించాను. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు మాట్లాడుతూ మూసి బాధిత ప్రాంతాల ప్రజలు ఎప్పుడు బుల్డోజాలు వస్తాయోనని తీవ్ర భయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. మూసి సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండడం దారుణం అన్నారు. మూసి బాధితుల పక్షాన బిజెపి నిలబడుతుందన్నారు.

## నేను మహారాష్ట్ర వచ్చింది ఓట్లు అడిగేందుకు కాదు: పవన్ కల్యాణ్



హృదయపూర్వక నమస్కారాలు అంటూ కొనసాగించారు. తాను ఇక్కడికి ఓట్లు అడిగేందుకు రాలేదని, మరాఠా వీరులకు నివాళి అర్పించడానికి వచ్చానని పవన్ తెలిపారు. మరాఠా యోధుల పోరాటాన్ని గుర్తుచేసుకోవడానికి, శివాజీ మహరాజ్ పరిపాలనను, స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని గుర్తుచేసుకోవడానికి వచ్చానని వివరించారు. స్వరాజ్యం అర్థం తెలిపిన నేల, అంబేద్కర్ జన్మించిన నేలపై నివాళులు అర్పించేందుకు వచ్చానని పేర్కొన్నారు. "గత పదేళ్లుగా నేను ఎన్డీయేతో కలిసి ఉన్నాను. బాలాసాహెబ్ ఠాక్రే మరణించినప్పుడు నివాళులు అర్పించిన వ్యక్తిని నేను. శివసేన వ్యవస్థాపకుడు, హిందూ హృదయ సామ్రాట్ బాలా సాహెబ్ ఠాక్రే నుంచి ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదాన్ని నేర్చుకున్నాను. అయితే, ఆయన జీవించి ఉన్నప్పుడు ఆయనను కలవలేకపోయాను. ఏ విషయంపై అయినా అధికారంతో సంబంధం లేకుండా పోరాటం చేయడం ఆయన నుంచి నేర్చుకున్నాను. ఇక, ఎన్డీయే ప్రభుత్వం విషయానికొస్తే... ఎన్డీయే హయాంలో డెగ్లూరులో ఎంతో అభివృద్ధి జరుగుతోంది. ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం, పోలీస్ స్టేషన్, హేమద్వంతి ఆలయ అభివృద్ధి జరుగుతోంది. అభివృద్ధి కొనసాగాలంటే ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజల సహకారం కావాలి. డెగ్లూర్ అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్డీయే సభ్యుడి విజయం ఎంతో అవసరం. మనం సనాతన ధర్మం కోసం నిలబడాల్సిన అవసరం ఉంది. సినిమాల్లో గొడవలు పెట్టుకోవడం, పోరాటాలు చేయడం ఎంతో ఈజీ. కానీ రియల్ లైఫ్ లో ధర్మ పోరాటాలు చేయడం ఎంతో కష్టం. మనం సనాతన ధర్మం కోసం పోరాడాలి, నిలబడాలి. మనం మతాలుగా విడిపోయినా సెక్యులర్ దేశంగా అవతరించాం. సనాతన ధర్మం కోసం పనిచేద్దాం. మనం ధైర్యంగా ఉంటే ఎవరు తల్వార్ పట్టుకుని వచ్చినా మనల్ని ఏమీ చేయలేరు" అని పవన్ స్పష్టం చేశారు. అంతకుముందు, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్ ప్రసంగిస్తూ... ఇవాళ డెగ్లూరుకు వచ్చింది పవన్ కల్యాణ్ కాదు... ఆంధీ కల్యాణ్ (తుపాను కల్యాణ్) అని అభివర్ణించారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలిచాక... పవన్ ఢిల్లీ వెళ్లారు. ఆ సమయంలోనే ప్రధాని మోదీ మొదటిసారిగా పవన్ ను ఆంధీ (తుపాను) అని అభివర్ణించారు. ఇప్పుడు అశోక్ చవాన్ కూడా అదే ప్రస్తావించారు. ఇక, డెగ్లూరు సభలో ఏపీ ఆరోగ్య మంత్రి సత్యకుమార్ ప్రసంగిస్తూ... ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురించి ప్రధాని మోదీ పార్లమెంటులో కూడా చెప్పారని, పవన్ ఆలోచన ఏపీలో 175 సీట్లలో 164 సీట్లు గెలిచేలా చేసిందని కొనియాడారు.

## చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్నుమూత

వెంటిలేటర్‌పై ఉంచి అత్యాధునిక చికిత్స అందించారు. అయినప్పటికీ ఆయన శరీరం చికిత్సకు సహకరించలేదని, మధ్యాహ్నం 12.45గంటలకు కార్డియాక్ అరెస్టుతో తుది శ్వాస విడిచారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఆయనకు భార్య ఇందిర, కుమారులు గిరీశ్, రోహిత్ ఉన్నారు. వీరిలో రోహిత్ సినీనటుడు కాగా, గిరీశ్ గల్ఫ్‌లో వ్యాపారం చేస్తున్నారు. సోదరుడి ఆరోగ్యం విషమించిన వార్త తెలియగానే ఢిల్లీలో ఉన్న చంద్రబాబు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్లే కార్యక్రమాన్ని రద్దు చేసుకుని హైదరాబాద్ చేరుకున్నారు. తమ్ముడి పార్థివదేహానికి నివాళులర్పించి, ఆయన కుమారులు రోహిత్, గిరీశ్ ను ఓదార్చారు. రామ్మూర్తినాయుడు భౌతికకాయం ఆదివారం ఉదయం 8 గంటలకు విమానంలో రేణిగుంటకు చేరుకోనుంది. అక్కడి నుంచి 9గంటలకు స్వస్థలమైన చంద్రగిరి మండలం నారావారిపల్లికి తరలించనున్నారు. నారావారిపల్లిలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు అంత్యక్రియలు జరగనున్నాయి. కాగా రామ్మూర్తినాయుడు మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. రామ్మూర్తినాయుడి భౌతికకాయానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. రామ్మూర్తినాయుడు కుటుంబసభ్యులకు మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాగా, కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ సీఎం చంద్రబాబును ఫోన్‌లో పరామర్శించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవాళ్లే ఫినిష్ అయ్యారు: కేటీఆర్

అయ్యేవాడా?. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం శాశ్వతం. రుణమాఫీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్లను కూడా మోసం చేశారు. రాజకీయాల్లో హత్యలు ఉండవు.. ఆత్మహత్యలు మాత్రమే ఉంటాయి' అని కామెంట్స్ చేశారు.



## కిష్టంపేట లో కొనసాగుతున్న సమగ్ర కటుంబ సర్వే

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 16

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో గత కొద్ది రోజులుగా సమగ్ర కటుంబ సర్వే నిర్వహిస్తున్నారు. ఇంతకు ముందే ఇంటింటికి ఇంటి నెంబర్ తో స్టిక్కర్లను ప్రతి ఇంటికి అతికించారు. 56 ప్రధానమైన ప్రశ్నలతో పాటు 19 అనుసంధాన ప్రశ్నలతో మొత్తం75 ప్రశ్నలతో సర్వే ముమ్మరంగా జరుగుతుంది. ఇంటింటి సర్వేలో భాగంగా ప్రతీ కుటుంబానికి ఇళ్లను, కుటుంబ యజమానిని ఇంటి నెంబర్లతో పాటు స్టిక్కర్లు అతికించే కార్యక్రమం పూర్తయింది. ఎన్యుమరేటర్లను ఈ మేరకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి రంగంలోకి దింపారు. అందులో ముఖ్యంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి.. ఈ అంశాలలో ఆ కుటుంబ స్థితిగతులు ఏంటని తెలుసుకునేందుకే ఈ సమగ్ర కుటుంబ సర్వే కొనసాగు తోంది. కులం, మతంతో పాటు ఆ కుటుంబం యొక్క సమాజంలో పరిస్థితి ఏ విధంగా ఉంది, కుటుంబ ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉంది, ఆ కుటుంబానికి ఏమైనా అప్పులు ఉన్నాయా, అప్పులను ఏ విధంగా తీర్చబోతున్నారు, దాంతో పాటు కుటుంబానికి ఉన్న భూములు ఏంటి, అవి ఏ విధంగా సంక్రమించాయి, కుటుంబం నుంచి ఎవరైనా వలస వెళ్లారా, విదేశాల్లో ఎవరైనా చదువు కుంటున్నారా, విదేశాల్లో ఎవరైనా ఉద్యోగాలు చేస్తున్నారా.. ఇటువంటి పూర్తి సామాజిక అంశాలతో కూడిన ప్రశ్నావళి ద్వారా తెలంగాణలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి. కుటుంబాల స్థితిగతులు ఏంటి, ఏ కులానికి సంబంధించిన వారు ఎంతమంది ఉన్నారు. ఇటువంటి పూర్తి స్థాయి లెక్కలతో సమగ్ర కుటుంబ సర్వేను చేపడుతున్నారు.



## జాతీయ పత్రికా దినోత్సవ సందర్భంగా వార్త మిర్రర్ జిల్లా రిపోర్టర్ గణేష్ సాగర్ ను సన్మానించిన మాజీ అడిషనల్ గవర్నమెంట్ అడ్వకేట్ రామ్మోహన్ సాగర్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ కోర్టు సమీపంలోని ఆఫీసులో వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ ని ఘనంగా సన్మానించిన అడిషనల్ గవర్నమెంట్ అడ్వకేట్ రామ్మోహన్ సాగర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజల అవసరాలను ప్రభుత్వ విధానాలకు అనుసంధానం చేసే వారధిగా నిలుస్తూ ఇంతటి గౌరవప్రదమైన హోదాలో ఎంతోమంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కొరకు పాటుపడుతున్న పత్రిక విలేకరులకు జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు నా మిత్రుడు వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ ని సన్మానించానని తెలిపారు ప్రముఖ న్యాయవాది రామ్మోహన్ సాగర్



## దాతృత్వం చాటుకున్న ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి.

కల్వకుర్తి ఊర్కొండ నవంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- మరోసారి దాతృత్వాన్ని చాటుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి. ఊర్కొండ మండలం బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన చెలమల రాములమ్మ వయస్సు 80 సంవత్సరాలు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఇట్టి విషయన్ని బిజెపి నాయకుల ద్వారా తెలుసుకున్న బిజెపి నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి తక్షణ సహాయం కింద రూ “5000 రూపాయలు అందజేయడం జరిగింది. మృతురాలి కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు చెరుకు వెంకటేష్ , కుమ్మరి ఆంజనేయులు, కోమల సాయికిరణ్, శ్రీనివాస్ రెడ్డి,వాటం ఆంజ నేయులు, మండల శివ చలమల తరుణ్ గౌని కుమార గౌడ్, అలాగే చలమల ముత్యాల గౌడ్ గారు పాల్గొన్నారు



## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 16

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని తహసీల్దార్ మమ్మద్ అబ్దుల్ ఖయ్యూం అన్నారు. శనివారం రాయికల్ మండలంలోని రామారావుపల్లె గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యం కు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందెందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు పండించిన తమ ధాన్యంను దళారులకు అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాస్ చక్రవర్తి, ఆర్ఐ పద్మయ్య, ఐకెపిసిసి గంగమణి, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడా జాతి జోలికి వస్తే తీవ్ర పరిణామాలు..

# లంబాడ హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబాల్ నాయక్



వార్త మిర్రర్ శంషాబాద్ లంబాడ జాతి జోలికి వస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని లంబాడ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ హెచ్చరించారు. శనివారంశంషాబాద్ మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో రంగారెడ్డి జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు కడవత్ హుమ్లా నాయక్ కలిసి మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన డాక్టర్ తేజావత్ ఎల్లయ్య నాయక్ జాతీయ అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి మరియు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవ రాంబల్ నాయక్ గారి ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లో దుద్యాలయం మండలం లగచర్ల గ్రామం, రోటిబండ తండా, పులిచెర్ల కుంట తండా మైసమ్మ గడ్డ తండా విధులకుంట తండా గడ్డమీద తండా హకీంపేట పోలేపల్లి ఈదులపల్లి తదితర గ్రామాలను సందర్శించి ప్రజల పై గత వారం రోజులుగా జరుగుతున్న విషయాలపై చర్చించినుది, అష్టదిగ్బంధంలో చేసి మా పచ్చని పొలాలలో కాలుష్య భూతాన్ని తీసుకోరావడానికి ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని తెలియజేశారు, లంబాడి భూములపై రాక్షస పాలకుల కన్ను పడింది,ఎట్టి పరిస్థితులనైనా మి భూములను వదలమని అవసరమైతే పండబెట్టి తొక్కైనా నీ భూములు తీసుకుంటాం అంటున్న తిరుపతి రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి సొంత అన్న తిరుపతిరెడ్డి ఏ హోదాలో మా లంబాడీల భూములు తీసుకొని ఫార్మా కంపెనీలకు ఇవ్వాలని చూస్తున్నారు, ఫార్మా కంపెనీలు ప్రైవేటు కంపెనీల? లేదా ప్రభుత్వ సంబంధించిన కంపెనీల? ప్రభుత్వ కంపెనీలు అయితే వందల ఎకరాలు ఉన్న పెద్దల భూములు కనిపిస్తే లేవా ఎకరా అరాయకరం మా లంబాడి భూములే మీకు కావాలా? అక్కడ కొన్ని భూములు ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎకరా అర ఎకరా లంబాడి గిరిజనులకు ఇచ్చిన భూములు అదే ఇందిరమ్మ రాజ్యంలో లంబాడి భూములను గుంజుకొని ఫార్మ కంపెనీల పేరు మీద వ్యాపారం చేయడమా, గత రాష్ట్ర ప్రభుత్వం యాచారం మండలంలో ముచ్చర్ల గ్రామం లో ఫార్మా సేజ్ పేరు మీద 14 వేల ఎకరాల భూములను సేకరించింది, అక్కడ ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేయకుండా ఆ భూములను ఏం చేశారు? ఏ పర్పస్ అయితే ఆ భూములను సేకరించారో ఆ పర్పస్ వాడాలి, లేదా తిరిగి ఆ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలి మరి అక్కడ భూములను ఏం చేశారు? ప్రైవేటు కంపెనీల కైతే రాష్ట్రంలో ఇప్పటికే చాలా ఫార్మా కంపెనీలు వచ్చాయి, ప్రపంచంలోనే హైదరాబాద్ రాష్ట్రం ఫార్మా కంపెనీలకు పేరుగాంచింది అలాంటి టైంలో ప్రైవేటు కంపెనీలు వారికి అవసరమైన భూములు ఆ కంపెనీలు కొనుక్కో లేవా, మధ్యలో ప్రభుత్వం బ్రోకరిజం ఎందుకు పేద రైతుల భూములు గుంజుకొని ఫార్మ కంపెనీలకు అప్పజెప్పే హక్కు మీకు ఎవరు ఇచ్చారు! అక్కడి రైతులకు సంబంధించిన అభిప్రాయం తెలుసుకోకుండా వారి అభిప్రాయాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వివరిస్తున్న తీరును లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది, లంబాడీలు అంటే గిట్టని తిరుపతిరెడ్డికి లంబాడి భూములపై కన్ను వేసి ఆ ప్రాంతంలో తన చుట్టాలకు సంబంధించిన ఫార్మా కంపెనీలను పెట్టి మా లంబాడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నరు, లగచర్ల రైతులను అరెస్టు చేసి కొంతమందిని 40 మందికి పైగా గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ వారిని ఏడిపించుకుని పోయి లంబాడి తండాలకు సంబడిచిన కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన లంబాడి నాయకులను ఒకరిని కూడా విడిపించుకోకపోవడం ఇది చూస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి కి లంబాడి పైన ఎంత కక్ష కట్టినట్టు అనిపిస్తున్నది, ఇదేనా ప్రజా పాలన? ఇదేనా రైతు పాలన! ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉన్నదా!! లేదా అనిపించే విధంగా తండాల చుట్టూ అర్ధరాత్రి చీకట్లో కూడా పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేస్తూ గత వారం రోజులుగా లంబాడి తండాలులి “అష్టదిగ్బంధనం”చేసి పార్టీల పేరు మీద అసలు విషయాన్ని పక్కదారి పట్టించి చుట్టుపక్కల కిలోమీటర్ల దూరంలో పోలీసులతో రోడ్లన్నీ బ్లాక్ చేసి ఈ లంబాడి రైతుల భూములను గుంజుకొని ఫార్మ కంపెనీలకు ఇచ్చి కోట్ల రూపాయలు గడచాలని రాష్ట్ర ప్రభుత్వము అక్కడ ఉన్న తిరుపతిరెడ్డి, అతని అనుచరులు చేస్తున్న ప్రయత్నంగా మనకు కనిపిస్తున్నది, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతం నుండి ఫార్మా కంపెనీలను వెనక్కి తీసుకోవాలని మా లంబాడీల జోలికి రావద్దని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నది,. మా ప్రజలతో చెలగాటం ఆడొద్దని ఇప్పుడిప్పుడే వలసలు పోయి మళ్లీ తండాలలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుంటున్నాం, భూమిని నమ్ముకుని జీవిస్తున్నాం భూమి మా ప్రాణంగా భూమి మాకు బతుకుదెరువుగా మేము జీవిస్తున్నాం, కానీ అన్యాయంగా అక్రమంగా దాడులు చేశారని నెపంతో మమ్ములను జైల్లో పెట్టి, భయభ్రాంతులకు గురిచేసి, మా భూములను గుంజుకోవాలని ప్రయత్నం ఏదైతే ఉందో అది మంచి పద్ధతి కాదని, అరెస్టు చేసిన లంబాడి రైతులను బేషరతుగా విడుదల చేయాలని వారి పైన పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని అదేవిధంగా ఆ ప్రాంతం నుండి ఫార్మా కంపెనీలను వెనక్కి తీసుకోవాలని లంబాడీల భూముల జోలికి వెళ్లకూడదని రాష్ట్ర ప్రభుత్వానికి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాం బల్ నాయక్ డిమాండ్ చేశారు లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని అక్కడి లంబాడి ప్రజలు ఎవరైతే జైళ్ళ పాలు ఇనారు అదే విధంగా ఆ ప్రాంత లంబాడి తండాలకు ప్రజలకు మద్దతుగా వారి పక్షాన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది,లంబాడి ప్రజలకు మేకు అండగా ఉంటామని తెలియజేస్తున్నాం.



## బాక్సింగ్ లో బంగారు పథకం సాధించిన సీఐఎస్ఎఫ్ జవాన్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 16

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ధమ్మన్నపేట గ్రామానికి చెందిన సీఐఎస్ఎఫ్ జవాన్ జిల్లా సీనియర్ బాక్సింగ్ క్రీడాకారుడు పాదం మహేందర్ తమిళనాడు లోని శివగంగ పట్టణంలో జరిగిన సౌత్ జోన్ ఛాంపియంషిప్ లో బంగారు పథకం గెలుపొంది డిసెంబర్ లో జరగబోయే ఆల్ ఇండియా ఇంటర్ సెక్టర్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన మహేందర్ ని తల్లిదండ్రులు పాదం రాజన్న-మల్లక్క మరియు తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ సెక్రెటరీ పాదం రవీందర్, కోచ్ నిట్టూరి మైసూర్, ఎస్ జిఎఫ్ సెక్రెటరీ వేణుగోపాల్, జగిత్యాల జిల్లా బాక్సింగ్ సెక్రెటరీ గువ్వ శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు గోవిందుల జలపతి, రాజు, రాజేందర్, అరుణ్, మహిపాల్, టిఆర్ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి, సీనియర్ క్రీడాకారులు జయ కృష్ణ, రాజ్ కుమార్, సోనీ అభినందించారు.

## గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ కోసం 160 మంది పోలీసు అధికారులు ,సిబ్బందితో బందోబస్తు



మిర్యాలగూడ నవంబర్ 16:- (వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ పట్టణం, మండలంలో ఈ నెల 17, 18న టీజిపిఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రూపు -3 పరీక్షల నిర్వహణకు గాను మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో 160 పోలీస్ అధికారులు, సిబ్బందితో బందోబస్తు నిర్వహించనున్నట్టు ఒన్ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్ తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్ లో విలేఖరులతో మాట్లాడుతూ మిర్యాలగూడలోని 28 పరీక్ష కేంద్రాలకు నలుగురు సిఐలు, 15మంది ఎస్ఐలు, 28 మంది ఎఎస్ఈ, హెడ్ కానిస్టేబుల్స్, 113 మంది కానిస్టేబుల్స్ బందోబస్తులో ఉంటారని ఆయన తెలిపారు. నాలుగు రూట్లు ఏర్పాటు చేసినట్టు ఆయా రూట్లలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్, పెన్, పెన్సిల్ తప్ప ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రి అనుమతించబోమని ఆయన తెలిపారు. షూస్ వేసుకుని రావద్దని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల 300 మీటర్ల వరకు నిషేధాజ్ఞలు సెక్షన్ 144 2 రోజుల పాటు అమలులో ఉంటుందని ఆయన అన్నారు. అదేవిధంగా పరీక్షలు జరుగుతున్న పట్టణ, మండల ప్రాంతాల్లో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## పాఠశాల కు ప్రొజెక్టర్ ప్రదానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 16జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాలలో శనివారం రోజున హైదరాబాద్ లో ఉంటున్నా అయోధ్య గ్రామస్థులు ముస్కు చంద్ర శేఖర్ రెడ్డి 45 వేల విలువ గల ప్రొజెక్టర్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలాకాలం నుండి తెలంగాణ లో ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టుతున్నామని, భవిష్యత్తు లో ఇంకా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ ఏనుగు రవీందర్ రెడ్డి, గ్రామ యువ నాయకులు కాటిపెల్లి మహేశ్వర్ రెడ్డి, ఏఏపిసి చైర్మన్ గంగాజల గ్రామ యువకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరెందర్, ఉపాధ్యాయులు ఎండీ రాజ్ మహ్మద్, జి శ్రీనివాస్, శైలజ, విజయలక్ష్మి వనమల, పి.ప్రవళిక పాల్గొన్నారు.




## మారుతి కొత్త మాడల్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి,నవంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణం మారుతి షోరూంనందు శనివారం నాడు కొత్త మోడల్ న్యూ డాజిలింగ్ డిజైర్ ను మున్సిపల్ చైర్మన్ యెడ్మ సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా కారును టెస్ట్ డ్రైవ్ చేసి ఫీచర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంచి ఫీచర్లతో నూతన కారు తయారు చేయడం అద్భుతం అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మారుతి సుజుకి షోరూం మేనేజర్ రాజశేఖర్ టీమ్ లీడర్ సైదన్న,సేల్స్ ఎగ్జిక్యూట్స్ నవీన్,మధు, సాయి,వాసు,హరీష్ లు పాల్గొన్నారు.



## టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్షలు సజావుగా జరిగేందుకు పటిష్ట బందోబస్తు

మిర్యాలగూడ నవంబర్ 16:-( వార్త మిర్రర్) తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలు మిర్యాలగూడలో 28 కేంద్రాలలో రెండు రోజులు పరీక్షలు జరుగుతున్నందున ప్రశాంతంగా సజావుగా పరీక్షలు జరిగేలా బందోబస్తు పకడ్బందీగా చేయాలని మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు కోరారు. శనివారం సాయంత్రం స్థానిక ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పోలీసు అధికారులు, సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది. పరీక్షలు జరుగుతున్న రెండు రోజులకు 144 సెక్షన్ అమల్లో వుంటుందన్నారు, పరీక్ష జరుగుతున్న రెండు రోజులు పట్టణం, మండలంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లను మూసి వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎగ్జామ్ రాయడానికి వచ్చు అభ్యర్థులందరూ టీజీపీఎస్సీ వారు చెప్పిన అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ పరీక్ష మంచిగా వ్రాయాలని కోరారు. సమావేశంలో ఒన్, టూ టౌన్, రూరల్, హలియా, నాగార్జునసాగర్ సిఐలు కోట కరుణాకర్, పి. నాగార్జున, కె. వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## 71 వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలు

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

కల్వకుర్తి నవంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:-అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలలో తలకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు కల్వకుర్తి పట్టణంలోని పీఏసీ ఎస్ కార్యాలయం ఆవరణంలో చైర్మన్ జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన వారోత్సవాల లో హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులకు రుణాలు ఇవ్వడం, ఎరువులు అందించడమే కాక.. పలు వ్యాపారాలు నిర్వహించి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించాడు. విత్తనాలు అమ్మేస్తాయి నుంచి పంట కొనుగోలు వరకు సహకార సంఘాలు ముందు వరుసలో ఉన్నాయన్నారు. రైతులు ఎల్లప్పుడూ ఒకే పంటను వెయ్యకుండా పంట మార్పిడి విషయంలో సహకార సంఘాలు రైతులకు తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, చైర్మన్ జనార్దన్ రెడ్డి, పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం.

### - టాస్క్ - సి.ఓ.ఓ,ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.

### -ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి.


కల్వకుర్తి.నవంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:– అమనగల్ పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిసుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగాసుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత ప్రజలు అందరూ ఈ నెల 19 మంగళవారం నుండి 27 బుధవారం వరకు ప్రతి రోజూ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు కొనసాగుతుంది అని,ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు,కంటి శుక్లాలకు సంబంధించిన సర్జరీలు కూడా చేయబడును అని ఈ శిబిరం తొమ్మిది రోజుల పాటు కొనసాగుతుందని ఈ కంటి వైద్య శిభిరం ఆమనగల్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు కల్వకుర్తి (రోడ్) నిర్వహిస్తున్నామని, నియోజకవర్గ ప్రాంత ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి క్యాంప్ కి హాజరయ్యే వారందరు ఒక కాఫీ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రాగలరని కోరారు.ఈ కార్యక్రమం లోఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి తో పాటు ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి,కరుణాకర్ గౌడ్, మల్లేష్ నాయక్,శ్రీను, కొండల్ రెడ్డి, అభినవ్ రెడ్డి, మల్లయ్య,కొండల్ యాదవ్, రఘు,గణేష్,శేఖర్,శ్రీపతి రాజు, విజయ్, నాగిల్ల శివ,కాకి శివ,కళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్

## చౌటుప్పల్ మున్సిపల్ టౌన్ అధ్యక్షుడిగా బొబ్బిళ్ళ రాజేందర్ ముదిరాజ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 16తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ చౌటుప్పల్ మున్సిపల్ టౌన్ అధ్యక్షుడిగా బొబ్బిళ్ళ రాజేందర్ ముదిరాజ్ నియమించారు నియామక పత్రాన్ని శనివారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బొబ్బిళ్ళ రాజేందర్ కు అందజేశారు. ఈ సంధర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ కి, స్టేట్ సెక్రటరీ గందురి నరసింహ కి, టిపిసిసి సేవాదల్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రావీరాల రాజేంద్రప్రసాద్ కి, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్ బాబా షరీఫ్, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ చౌటుప్పల్ మోగుదాల రమేష్ గౌడ్,శేఖర్ గౌడ్, సంద గళ్ళ సతీష్, బత్తుల విప్లవ్, చెరుకు లింగస్వామి గౌడ్, కరీం, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను సన్మానించిన కనకాల శివాజీ కురుమ

ఎల్బీనగర్ నవంబర్ 16 :ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నివాసంలో కురుమల సాంప్రదాయము వస్త్రమైనటువంటి కురుమ గొంగడితో హైదరాబాద్ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ కనకాల శివాజీ కురుమ ఆయన నివాసంలో కుటుంబ సమేతంగా వెళ్లి ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీని సన్మానించడం తనకెంతో సంతృప్తినిచ్చిందని హైదరాబాద్ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ కనకాల శివాజీ కురుమ పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, కురుమ కుల పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కోఆర్డినేషన్, పర్యవేక్షణ కమిటీ (దిశ) పర్యవేక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న..చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 16 ==

రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సామాజిక మరియు మానవ వనరుల అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు కోసం జిల్లా అభివృద్ధి కోఆర్డినేషన్ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) పర్యవేక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న లిటిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈ సమావేశంలో జిల్లాలో పనిచేస్తున్న 28 శాఖలకు సంబంధించిన 67 అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... మల్లాపూర్ లోని పేదల కోసం నిర్మించిన ఇళ్లను మధ్యలోనే నిలిపివేయడం జరిగిందని వాటికోసం నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేసి పేదలకు అందజేయాలని కోరారు. అలాగే మరొక మూడు అంగన్ వాడి కేంద్రాలను మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అదనపు కలెక్టర్ లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠ మహేశ్వర స్వామికి బోనాలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 16

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నుండి శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠ మహేశ్వర స్వామి దేవాలయం వరకు గౌడ కులస్తులు శ్రీ సూరమాంబ కంఠ మహేశ్వర స్వామి వారికి బోనాల పండగ ఉత్సవాల్లో పోతరాజుల విన్యాసాలు, మహిళా కళాకారులు వినూత్న రీతిలో నిర్వహించిన డాన్స్ కార్యక్రమాలు, డోల్ల విన్యాసాలు, డప్పుల విన్యాసాలు, శివసత్తుల శిగాలతో అంగరంగ వైభవంగా కంఠమహేశ్వర స్వామి యొక్క బోనాలను గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ మొత్తం ఒక్క పండగ వాతావరణం నెలకొంది.అంతకు ముందు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దేవాలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, స్థానిక కౌన్సిలర్ సందగల్ల విజయ సతీష్ గౌడ్, 17 వ వార్డు కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్, గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య గౌడ్, అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్, సలహాదారులు తోర్పునూరి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు చేవగోని వెంకటేష్ గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోర్పునూరి వెంకటేష్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల శ్రీశైలం గౌడ్, సహాయ కార్యదర్శిలు మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, తోర్పునూరి బాబు గౌడ్, కోశాధికారి ఉష్కాగుల రమేష్ గౌడ్, ప్రచార కార్యదర్శిలు ఉడుగు మల్లేశం గౌడ్, తోర్పునూరు మల్లేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి చెరుకు లింగస్వామి గౌడ్, సాంస్కృతిక కార్యదర్శి వరగంటి మహేందర్ గౌడ్, సభ్యులు చింతకింది నర్సింహ గౌడ్, రాజపేట అశోక్ గౌడ్, బోడిగ



బాలకృష్ణ గౌడ్, వర్కాల పాండు గౌడ్, తోర్పునూరి శ్రీనివాస్ గౌడ్, చెరుకు సత్యనారాయణ గౌడ్, వర్కాల రవి గౌడ్, ఉస్కాగుల శ్రీశైలం గౌడ్, బొంగు రమేష్ గౌడ్, సలహాదారులు బొంగు జంగయ్య గౌడ్, ఉడుగు ఇస్తారి గౌడ్, పాలకూర్ల స్వామి గౌడ్, ఉష్కాగుల దశరథ గౌడ్, కాసుల వెంకటేశం గౌడ్, మారూపాక సైదులు గౌడ్, గౌడ నాయకులు ఫబ్బ రాజు గౌడ్, మొగుదల రమేష్ గౌడ్, తొర్పునూరి రవి గౌడ్, లింగస్వామి గౌడ్, పబ్బ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పట్ల చొరవ తీసుకోండి

### కేటీఆర్ ని కోరిన జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింత రెడ్డి.

మిర్యాలగూడ, నవంబర్ 16 :-(- వార్త మిర్రర్ ప్రతినిధి)రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుల పట్ల చిన్నచూపు చూస్తుందని జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు విన్నవించారు. శుక్రవారం హైదరాబాదులో టిఆర్ఎస్ భవన్ లో కలిసిన ఆయన మాట్లాడుతూ వరి ధాన్యము గిట్టుబాటు ధర గురించి కూడా ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతు పండించిన అన్ని రకాల పంటలకు క్వింటాకు 500 బోనస్ ఇస్తానని హామీలు ఇచ్చారని, ప్రస్తుత వరి సీజన్లో కేవలం సన్న రకం ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తానని రైతులను మోసం చేస్తున్నారని, సన్నరకం దాన్యం తేమశాతంతోనే అమ్మాలి కాబట్టి నేరుగా 90 శాతం మంది రైతులు రైస్ మిల్లులు, ప్రైవేటు సంస్థలకు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని ఈ విషయం ప్రభుత్వానికి తెలిసినప్పటికీ రైతులకు పూర్తిస్థాయిలో బోనస్ ఇవ్వాలంటే ఎకరానికి 25 క్వింటాలనుండి 30 క్వింటాలు దిగుబడివస్తుంది ఎకరానికి 12500 నుండి15వేలవరకు రైతులకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందని వాటిని ఇవ్వకుండా ఐకేపీ, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మిన ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని రైతులను మోసం చేస్తుందని ఈ విషయంలో కేటీఆర్ చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. తమ ప్రభుత్వ హయాంలో . క్వింటాకు 2600 నుండి 2800 వరకు సన్నరకం ధాన్యానికి ధరను పొందారని ఈ ఏడాది 2200 నుండి 2300 వరకు మాత్రమే రైతులు



తాము పండించిన సన్న రకం ధాన్యాన్ని అమ్ముకోవటం వలన రైతులకు తీవ్ర నష్టం వస్తుదని అలా కాకుండా ఎక్కడ రైతు ఎక్కడ విక్రయించినప్పటికీ మద్దతు ధర 2320 తోబాటు 500 బోనస్ కలిపి 2830 ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంని సందర్శించిన తెలుగుదేశం నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 16

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ను మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య పరిశీలించడం జరిగింది. 1995లో ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చే ప్రారంభించడం జరిగినది. ఈ కళ్యాణమండపం ద్వారా పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పెండ్లిలు శుభ కార్యక్రమాలు చేసుకోవడానికి వీలుగా ఆనాడు రాష్ట్ర మంత్రివర్యులు స్వర్గీయ ఎలిమినేటి మాధవ రెడ్డి గారి సహకారంతో నిర్మాణం జరిగినది. తదానంతరము ఎంతో మందికి ఈ కళ్యాణమండపం ద్వారా కార్యక్రమాలు జరిగినవి కానీ వర్షము విపరీతంగా పడటం వలన కాలువ పెద్ద ఎత్తున వచ్చి కళ్యాణ మండపం ప్రహరీ గోడ ధ్వంసం అయినది అదేవిధంగా కళ్యాణ మండపంలో అక్కడక్కడ ఫ్లోరిన్ దస్కింది కిటికీలకు అద్దాలు లేవు ఫ్యాన్ల సౌకర్యం ట్యూబ్ లైట్లు ప్రస్తుతం పనిచేయటం లేదు కావున దీని పనుల నిమిత్తం కొంత నిధులు ప్రకటించి కళ్యాణమంటపాన్ని బాగు చేపించాలని ఇట్టి విషయాన్ని శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ నన్నూరు నర్సిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లను వారు ఇట్టి విషయాన్ని దేవస్థాన కమిటీ లో పెట్టి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చినారు. వారికే ఈ ప్రాంత ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వర్గాల వెంకటేష్ గౌడ్ ఉపాధ్యక్షులు నల్ల



పర్వతాలు యాదవ్ మారగోని అశోక్ గౌడ్ చౌటుప్పల మున్సిపల్ టిడిపి అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ గోషిక పాండు చిలువేరు రాజు మండల టిడిపి కార్యవర్గ కార్యదర్శి తడక కోటేశ్వర్ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి శ్రీనివాస్ సంజయ్ తదితరులు

# అయ్యప్ప మాలధారణ వేయడం దేవుడు ఇచ్చిన గొప్ప వరం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 16చౌటుప్పల సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చౌటుప్పల్ పురపాలక సంఘం చైర్మన్ రెడ్డి రాజు ప్రారంభించారు ఈరోజు అన్నదాతలు కంచర కుంట్ల రామిరెడ్డి దంపతులు చెవగొని వెంకటేశం దంపతులు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన భక్తులు అదృష్టవంతులు అయ్యప్ప మాలధారణ అందరూ వల్ల అయ్యే పని కాదు స్వామివారి దయవల్ల మీరందరూ అయ్యప్ప మాల వేసి ఇక్కడ దేవాలయంలో ఉంటున్నారంటే ఇక్కడ సాక్షాత్తు శబరిమల నుండి అయ్యప్ప వచ్చి చౌటుప్పల్ లో ఉన్నట్లే అనిపిస్తాది అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ చేయడం గొప్ప సంకల్పంతో చేసే పని స్వామివారికి అన్న ప్రసాద వితరణ చేసి భక్తులు ప్రతి ఒక్కరు అయ్యప్ప స్వామి వారి అనుగ్రహం పొంది ఈ చౌటుప్పల పట్టణం దినదిన అభివృద్ధి చెంది ఆ అయ్యప్ప దీవెన్లు ఈ చౌటుప్పల పట్టణంపై మరియు ఈ ప్రాంతం పైన ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాను ఈరోజు అన్న ప్రసాద వితరణ చేసిన భక్తులకు స్వామివారి అండదండలు ఎల్లప్పుడు ఉండి సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో భగవంతుడు కల్పించాలని కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురు స్వామి,బొబ్బిళ్ళ మురళి గురు స్వామి,తూర్పాటి శంకర్ గురుస్వామి, చింతల సాయిలు,ఉప్పు ఆంజనేయులు,దేవరపల్లి



గోవర్ధన్ రెడ్డి,కంచరకుంట్ల వెంకటరెడ్డి, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్ గౌడ్, పబ్బు కుమార్, పోలుదాసు నగేష్,బొడ్డు రాజేందర్ రెడ్డి, అనుమరాజ రాజశేఖర్,అనంతరామయ్య చౌదరి, గుర్రం వెంకటేశం, బోరెం వెంకట్ రెడ్డి వేమిరెడ్డి ధర్మారెడ్డి,కిన్నె మధుసూదన్,జక్కర్తి శేఖర్, బోడ స్వామి, తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూపు

## - 3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు చూడాలి

### సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ నవంబర్ 16:-( వార్త మిర్రర్ ప్రతినిధి) టీజీపిఎస్సి ఆధ్వర్యంలో ఈ నెల 17, 18న నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షలను మిర్యాలగూడలో పకడ్బందీగా, జాగ్రత్తగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ కోరారు. మిర్యాలగూడలోని 28 పరీక్ష కేంద్రాల డిపార్ట్మెంట్ ఆఫీసర్లను సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ కోరారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జరిగిన డిపార్ట్మెంట్ ఆఫీసర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రం బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్, డిఓలపై ఉందని ఆయన అన్నారు. ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రం వరకు చేర్చే మీదని ఆయన తెలిపారు. పరీక్షలను బాధ్యతాయుతంగా పకడ్బందీగా, జాగ్రత్తగా నిర్వహించాలని ఆయన కోరారు. గెజిటెడ్ అధికారులనే డిపార్ట్మెంటల్ ఆఫీసర్లుగా నియమించామని ఆయన తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, పరీక్షల రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ టి. వెంకటరమణలు మాట్లాడారు.



## ఉప్పల వెంకటేష్ కొడుకు పెళ్లికి ఉద్యమ నేత కెసిఆర్ కు ఆహ్వానం.

కల్వకుర్తి. తలకొండపల్లి నవంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:–తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. నవంబర్ 27 వ తేదీన హైదరాబాదులో విఎంఆర్ కన్వెన్షన్ లో జరుగునున్న తన చిన్న కుమారుడు ఉప్పల అనిల్ వివాహానికి రావాలని ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం ఎర్రవెల్లి లోని తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్ ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు ..

## ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేసేది పాత్రికేయులే

### సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్ )

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా సామాజికవేత్త జిల్లా బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక చైతన్యం కోసం సమాజ శ్రేష్ కోసం నిరంతరం తపిస్తూ నిష్పక్షపాతంగా పనిచేస్తూ నిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజల అవసరాలను ప్రభుత్వ విధానాలను ఏ స్వార్థం లేకుండా మంచి చెడులను ఎత్తిచూపి సమాజ శ్రేయస్సు కోరుకునే పాత్రికేయ మిత్రులందరికీ జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## తార్నాకలో ఆటో డ్రైవర్లు బిక్షాటన చేస్తూ నిరసన

### కుక్కతోక వంకరలా కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారం అంటూ ఆటో డ్రైవర్ల మండిపాటు.

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 16 ....కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని అందుకు సంకేతంగా శనివారం తార్నాకలో పలు ఆటో డ్రైవర్ సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ సంఘాల జెఏసి నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆదుకోవాలనిగత నాలుగు రోజుల నుంచి వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టినా ఈ ప్రభుత్వానికి స్పందన లేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఆర్టీసిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకంతో మహిళలంతా బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తూ తమ ఉపాధిపై దెబ్బపడిందన్నారు. దీంతో పాటుగా ఓలా, ఊబర్ వంటి సంస్థలతో ఆటో డ్రైవర్లు పూటగడవనీ దయనీయ స్థితిలో ఉన్నారని తెలియజేశారు. కుటుంభ పోషణ, ఆటో ఫైన్స్ నెలవారి చెల్లింపులు చేయలేక నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటేస్తే తమను నట్టేట ముంచే పరిస్థితి తీసుకువచ్చిందన్నారు. కుక్క తోక వంకర అనే సామెతలా మారిందని అన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఓలా ఊబేర్ సంస్థలను నిషేధించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో సంఘాల జెఏసి నాయకులు కొమరయ్య యాదవ్, పల్లేర్ల రవి, సాయిలు, హరిబాబు, కుమార్ బాయి, ఈశ్వర్,పాండే గౌడ్ తదితరులున్నారు.



## తార్నాకలో మూలం సంతతో పట్టణ వాసుల చెంతకే గ్రామీణ సహజ ఉత్పత్తులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 16... గ్రామభారతి, సిఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం తార్నాకలోని మర్రి కృష్ణా హాల్లో 5వ మూలం సంతను నిర్వహించారు. ఈ సంతలో సుమారు 70 స్టార్లు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సహజ సిద్ధమైన వ్యవసాయ, గోఆధారిత ఉత్పత్తులను, ఖాది వస్త్రాలు, పట్టణ వాసులకు అందు బాటులో ఉంచారు. ప్రకృతి నుంచి అందరూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలనేదే ఈ మూలం సంత ప్రధాన ఉద్దేశ్యం అని గ్రామభారతి అధ్యక్షురాలు సూర్యకళ తెలియజేశారు. కావునా పట్టణ వాసులంతా రైతులను, వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వారందరిని ప్రోత్సహించాలనీ కోరారు. నేడు ఎక్కడ చూసినా ప్రతి ఒక్కరూ కెమికల్స్ తో కూడిన వస్తువులు ఆహార పదార్థాలను వాడుతున్నారని దీనివల్ల ఆరోగ్యానికి చేటు చేస్తుందన్నారు. మంచి ఆరోగ్యాన్ని నిర్మించుకోవాలంటే కెమికల్స్ తో సంబంధంలేని ఆహార పదార్థాలను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి సేకరించిన వివిధ ఆరోగ్య కరమైన తిను పదార్థాలను ఇతర వస్తువులను ఇక్కడ ఎగ్జిబిట్స్ చేయడం జరిగిందన్నారు. ప్రజలు వాటిని వినియోగించుకొని గ్రామీణ చేతివృత్తుల వారిని ప్రోత్సహించాలని అధ్యక్షురాలు సూర్య కళ విజ్ఞప్తి చేశారు.



## లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు రద్దు చేయాలి

### ఓయూ జేఏసీ నాయకులు మోతిలాల్ నాయక్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 16...... కాంగ్రెస్ అంటే ఇల్లు ఇచ్చేది, భూములు పంచేది అలాంటిది రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేద గిరిజనుల భూములను బలవంతంగా లాక్కుంటుందని, పేదల ఇళ్లను కూల్చివేస్తున్నారని ఓయూ జేఏసీ నాయకులు మోతిలాల్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల ఘటనలో అమాయక గిరిజనులపై అక్రమంగా కేసులు బనాయించి జైల్లో నిర్బంధించటానికి వ్యతిరేకంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ లగచర్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ ఫార్మా కంపెనీ కోసం లంబాడా గిరిజనుల భూములు లాక్కోవడం అన్యాయం అన్నారు. ఫార్మా కంపెనీ ఏమైనా ప్రభుత్వ ప్రాజెక్టా అని ప్రశ్నించారు. ప్రైవేట్ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడానికి రేవంత్ రెడ్డికి ప్రేమ ఉంటే రెడ్ల భూములను ఇవ్వాలని అన్నారు. ఈ ఘటనలో 90 సంవత్సరాల మహిళపై కూడా దాడి చేయడం ఏమైనా చర్య అని అన్నారు. రాష్ట్రంలో తక్షణమే ఫార్మా కంపెనీలను రద్దు చేయాలి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 12 శాతం ఉన్న గిరిజనుల రిజర్వేషన్లను తొలగించేందుకు ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. గిరిజన సామాజిక వర్గానికి చెందిన మంత్రిగా ఉన్న సీతక్క ఇటీవల చెంచుల పై జరిగిన దాడి ఘటనలో బాధితులను పరామర్శించి.. లగచర్లలో లంబాడాలపై ప్రభుత్వం, పోలీసులు జరిపిన దాడిని నిరసించకపోవడాన్ని మోతిలాల్ నాయక్ తప్పుపట్టారు. లగచర్లలో ఫార్మా కంపెనీలకు భూములు లాక్కోవడాన్ని ఉపసంహరించుకోవాలని, లంబాడాలపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల్లో తగిన సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యావత్తు దేశమంతా లగచర్ల వైపు చూసేలా చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అరుణ్ నాయక్, అనిల్ నాయక్, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ నగర్ కాలనీలో జిహెచ్ఎంసి నిబంధన విరుద్ధంగా బహుళ అంతస్తు నిర్మాణం

### అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారిన వనస్థలిపురం పరిసర ప్రాంతాల కాలనీలో జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి పడుతున్న తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు

ఎల్బీనగర్ 16 నవంబర్ ఎల్బీనగర్ సర్కిల్ వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలోజిహెచ్ఎంసి నిబంధనలను విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ కాలనీలో సాగర్ జాతీయ రహదారి పక్కనే నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తు నిర్మాణం జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు అటువైపు కూడా చూడడం లేదు. ఓంకార్ నగర్ కాలనీ తో పాటు చుట్టుపక్కల కాలనీలలో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని డివిజన్ ప్రజల ఆరోపిస్తున్నారు.జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుతోజిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి పడుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు, చైన్ మెన్లు మాత్రం తమ జేబులు నిండితే చాలు అనే విధంగా వ్యవహరి స్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి నుండి రెసిడెన్షియల్ ఇండ్ల నిర్మాణం కోసం అనుమతులు పొంది అట్టి నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లతో పాటు వాణిజ్య భవనాలను నిర్మిస్తూ పూర్తిగా నిబంధనలకు తూట్లు పడుతున్నారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో చైన్ మెనులుగా పని చేస్తున్న ఉద్యోగుల కనుసొన్నల లోనే ఈ అక్రమ నిర్మాణాలు జరుగుతాయని, పై స్థాయి అధికారులతో భేరసారాలు చేస్తూ బౌలాంతస్తుల అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా సహకరిస్తూ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ కాలనీలో సాగర్ ప్రధాన రహదారి పక్కనే ఇంత పెద్ద



అక్రమ భవన నిర్మాణం జరుగుతున్న జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎందుకు కనిపించడం లేదని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నత స్థాయి అధి కారులు అక్రమ నిర్మాణాలను అరికట్టి జిహెచ్ఎంసి కి పెద్ద ఎత్తున కోల్పోతున్న ఆదా యాన్ని వచ్చే విధంగా చర్యలు సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## బీసీలు పోరాడితే అగ్రవర్ణాలు అనివార్యంగా కుర్చీలు ఖాళీ చేయడం ఖాయం

### తెలంగాణలో రానున్నది బీసీల రాజ్యమే...

### బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్

### నిజామాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)

రాజ్యాధికారమే జెండా, ఎజెండా గా బీసీలందరూ ఐక్యమత్యంగా ముందుకు సాగాలని దాసు సురేశ్ పిలుపునిచ్చారు. బీసీల ఐక్యమత్యంతో తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీసీల రాజ్యమేనని ఆయన వెల్లడించారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నాగయ్య నేతృత్వంలో శనివారం బీసీల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీరాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ హాజరయ్యారు.బీసీలు రాజ్యాధికారం కోసం దృఢంగా పోరాడితే అగ్రవర్ణాలు అనివార్యంగా అధికార కుర్చీలు ఖాళీ చేయడం ఖాయమన్నారు. రాజ్యాధికార సాధనకై బీసీ గోరా?లను తయారు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీలది అవకాశవాద రాజకీయమేనని ఆయన దుయ్యబట్టారు.జాతీయ పార్టీలు ఓబీసీలను అమాయ కులను చేసి మోసపూరిత విధానాలను అనుసరిస్తున్నాయని ఆరోపించారు.సమాన వాటా కోసం.. హక్కుల కోసం.పార్టీ టిక్కెట్ల కోసం..సంక్షేమ పథకాల కోసం..ఏ పార్టీ కోసం ఎదురుచూసేది లేదన్నారు.. చేయిచాచి అడిగేది లేదు..ఇక బరిగీసి కొట్లాడుడే బీసీల ముందున్న ఏకైక మార్గమని ఆయన అన్నారు.దేశ రాజకీయలను ప్రభావితం చేసే స్థాయికి చేరుకున్నాయని ,అధికారం కట్టబెట్టడంలో బీసీ వర్గాలే నేడు కీలకంగా మారాయని స్పష్టం చేశారు.రాష్ట్రంలో కొనసాగుతున్న కులగణనపై ప్రత్యేక పర్యవేక్షణ అవసర%శీ% ఉందన్నారు. బీసీలంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాధి కారమే జెండా ,ఎజెండాగా ముందుకు సాగాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. త్వరలో అన్ని



మండలాలలో అన్ని బీసీ కుల సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి బీసీలలో పెద్దఎత్తున రాజకీయ చైతన్యం తీసుకొస్తామన్నారు..లక్ష మందితో త్వరలో ఉత్తర తెలంగాణ వ్యాప్త భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బీసీలు తలుచుకుంటే ఢిల్లీ గద్దెను శాసించే సత్తా ఉందని ఆయన ఈ సందర్భంగా దాసు సురేశ్ స్పష్టం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు హైమావతి, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్, నిజామాబాద్ ఉపాధ్యక్షులు అల్లుళ్ల నారాయణ, హనుమకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు జూలూరి రమేష్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారి పద్మావతి, బీసీ లెక్చరర్స్ జెఎసి స్టేట్ కన్వీనర్ కాముని సుదర్శన్, కరీంనగర్ బాధ్యులు కుమార్ గౌడ్ ,నిజామాబాద్ ఉపాధ్యక్షులు కరాటే రమేష్, సలహాదారులు నామాల శంకర్, ఉస్కెల గంగారాం, కామారెడ్డి ఇన్చార్జి సూర్య మల్లేష్, సహాయక ఇన్చార్జి చింతల శంకర్,, సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్, కరీంనగర్ మహిళా విభాగం ఇంచార్జ్ సామనపల్లి లక్ష్మి , స్వరూప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక బాధ్యత విద్యార్థి దశలోనే అలవర్చుకోవాలి

### రిటైర్డ్ డిగ్రీ ప్రిన్సిపల్ బూర్ల దక్షిణామూర్తి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 16

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విస్డం హైస్కూల్లో శనివారం రోజున "విద్యార్థులు - సామాజిక బాధ్యత"అనేటువంటి అంశం మీద ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా కోరుట్ల మహిళ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ బూర్ల దక్షిణామూర్తి పాల్గొని విద్యార్థులకు అవగాహన కలిగించారు. వారు మాట్లాడుతూ నీరు, విద్యుత్తు పొదుపుగా వాడాలని, ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ ను పూర్తిగా వినియోగం మానేయాలని, వాయుకాలుష్యం, శబ్ద కాలుష్యం నీటి కాలుష్యం తగ్గించాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,చెట్లు నాటి పర్యావరణాన్ని సంరక్షించడం సామాజిక బాధ్యత అని దానిని విద్యార్థి దశలోనే అలవర్చు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## తార్నాక లో ఫుట్ పాతుల పై నిర్మాణాలను తొలగించిన జిహెచ్ఎంసి అధికారులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 16... తార్నాక లో ఫుట్ పాత్ ఆక్రమణలపై జిహెచ్ఎంసి అధికారులు కొరడా జులిపించారు. నిర్మాణాలను కూల్చివేసి ఫుట్పాత్ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. తార్నాక జంక్షన్ విస్తరణలో భాగంగా సికింద్రాబాద్ జిహెచ్ఎంసి ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్( ఈ.ఈ) పేర్రాజు ఆధ్వర్యంలో ఈ కూల్చివేత్తలు సాగాయి. తార్నాకలోని హెచ్.పీ పెట్రోల్ బాంక్ యజమాని ఆక్రమించిన ఉన్న ఫుట్ పాత్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమం లో కూల్చివేతలను అడ్డుకునేందుకు హెచ్పి పెట్రోల్ పంపు యజమాని ప్రయత్నించారు. జిహెచ్ఎంసి అధికారులతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ నిబంధనల మేరకే కూల్చివేతలను చేపట్టామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్రాజు ఈ సందర్భంగా తెలిపారు. పెట్రోల్ పంప్ యజమాని ఫుట్ పాత్ ను ఆక్రమించి వాడుకుంటు న్నారని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ఈ కూల్చివేతలు ఆక్రమణలను తొలగింపును చేపట్టామని తెలిపారు. తార్నాక జంక్షన్ లోని ఈసీఐఎల్ క్రాస్ రోడ్ ఉప్పల్ రోడ్ సైడ్ లో ఉన్న రోడ్డు ఆక్రమణలు తొలగించారు. ప్రజలకు అసౌకర్యంగా కలిగించే ఎలాంటి నిర్మాణాలనైనా అనుమతి లేకుంటే తొలగిస్తామని ఈ సందర్భంగా ఈ పేర్కొన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు లోబడే నిర్మాణాలు చేపట్టాలని అతిక్రమిస్తే కూల్చివేతలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.



## అభివృద్ధి పనులల్లో నాణ్యత పాటించాలి

కల్వకుర్తి నవంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మున్సిపాలిటీలోని 20వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా సీసీ రోడ్ పనులను శనివారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.పనులు నాణ్యతగా త్వరిత గతిన చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ చిన్న, నాయకులు చిత్తరి శ్రీను, సంతు యాదవ్, కరణ్, సైదులు యాదవ్, శివ, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు



## కోల్ ఇండియా స్థాయి క్రీడల్లో రాణించిన కార్మిక క్రీడాకారులకు ఘన సన్మానం

మందమర్రి నవంబర్ 16వార్త మిర్రర్ ప్రతినిధి ఒడిశాలోని సంబల్ పూర్ లో ఇటీవ జరిగిన కోల్ఇండియా బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ లో గెలుపొందిన సింగరేణి కార్మిక క్రీడాకారులను సింగరేణి ఎరియా జిఎం దేవేందర్ ఘనంగా సన్మానించారు. శనివారం జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కోల్ ఇండియాలో గెలుపొందిన సింగరేణి కార్మికులను ఘనంగా సన్మానించారు. కోల్ఇండియా బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ లో ఏరియాకి చెందిన వెంకటేశ్వర్లు (వర్క్ షాప్ ఎలక్ట్రికల్ ఫోర్ మెన్), గోల్డ్ మెడల్, భాగ్యశ్రీ (జూనియర్ అసిస్టెంట్) కాసిపేట-2 బ్రోంజ్ మెడల్, మనోహర్ (జనరల్ మజ్దూర్, కాసి పేట-1) బ్రాంజ్ మెడల్ సాధించారు,ఆర్ జీ-1, ఆర్జీ-2 లో కంపెనీ లెవెల్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో మందమర్రి, బెల్లంపల్లి టీంలు విజేతలుగా నిలవగా, కొత్తగూడెంలో జరిగిన కంపెనీ లెవెల్ కల్చరల్ ప్రోగ్రాంలో ఏరియాకి చెందిన ఆర్కెస్ట్రా టీం విజేతగా నిలిచి కోలిండియాకి సెలెక్ట్ కావడంతో వీరందరిని జిఎం ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఇదే స్పూర్తిని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని మంచి విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణ కు టు వీలర్ వెహికల్ ఫిట్నెస్ ఎంతో ముఖ్యం.

### శ్రీ బాలాజీ బైక్ జోన్ అధినేత సామ పవన్ రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

రోడ్డు ప్రమాదానికి కారణాలు అనేకం ఉంటాయని వేగ పరిమితులకు మించి అతివేగం డ్రైవింగ్ చేయడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం డ్రంక్ అండ్ డ్రైవ్ ఇవే కాకుండా చాలా సమస్యలు ఉంటాయని తెలిపారు సామ పవన్ రెడ్డి ప్రస్తుతం రోడ్ల పరిస్థితి బాగా లేకపోవడంతో టు వీలర్ వెహికల్స్ ఫిట్నెస్ పై ప్రజలు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు ప్రమాదాల నివారణకు వేకిల్స్ ఫిట్నెస్ ఎంతో ముఖ్యమని రోడ్డు ప్రయాణంలో మన ప్రాణాలు కాపాడేది మనం నడిపే వాహనమే అని అన్నారు మనం నడిపే వాహనానికి బ్రేక్ డౌన్, వెహికల్ లో ఆయిల్ లేకపోవడం, స్పార్క్ ప్లగ్ చూసుకోకపోవడం, క్లచ్ ప్లేట్ల సమస్య, డిస్క్ ప్యాడ్స్, యాక్స్ లెటర్ సమస్య, రియర్ రేవ్ మిర్రర్ సమస్యలతో టు వీలర్ వాహనాలు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు, మనం ఎంత ఆరోగ్యంగా ఉంటామో మనం నడిపే వెహికల్ కూడా అంత జాగ్రత్తగా చూసుకుంటే మన ప్రయాణం సుఖాంతవంతంగా ఉంటుందని తెలిపారు శ్రీ బాలాజీ బైక్ జోన్ అధినేత సామ పవన్ రెడ్డి

## ఎస్సీ వర్గీకరణతోనే దళితులకు సమన్యాయం

### -ధర్మసమాజ్ పార్టీ నాయకులు నందిపాటి రాజు -



మందమర్రి నవంబర్ 16: వార్త మిర్రర్ ప్రతినిధి ఎస్సీ వర్గీకరణ తోనే దళితులకు సుమన్యాయం సమానత్వం చేకూరుతుందని ధర్మ సమాజ పార్టీ చెన్నూర్ నియోజకవర్గం నాయకులు నందిపాటు రాజు స్పష్టం చేశారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు ఏకపక్షంగా కొన్ని కులాలు చేజిక్కించుకుంటు న్నాయని జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి వచ్చే విధంగా ఎస్సీ వర్గీకరణ జరగాలని ఆయన కోరారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని వెంటనే అమలు చేస్తామని ప్రకటించి ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లకు ఆర్డినెన్స్ తీసుకువచ్చి వర్గీకరణ అమలు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టు కోలేకపోయారని ఆయన విమర్శించారు. డీఎస్సీ నియామకాల్లో, గ్రూప్ వన్ నోటిఫికేషన్ లలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని వర్గీకరణ చట్టం చేసేంతవరకు కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయవద్దని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత కులాల మధ్య అసమానతలు తొలగాలంటే ఎస్సీ వర్గీకరణ పక్కాగా అమలు జరగాలని అన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన కమిషన్లు అన్ని వర్గీకరణకు అనుకూలంగా నివేదికలు ఇచ్చాయని, ఇప్పటికీ యూనివర్శిటీ మెట్లు ఎక్కని ప్రభుత్వ ఉద్యోగం అంటే తెలియని దళిత ఎస్సీ కులాలు దాదాపు 45 పైగా ఉన్నాయని వర్గీకరణ ద్వారానే దళితులందరికీ సమన్యాయం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి దళితులందరికీ సమాన అవకాశాలు అందేలా చూడాలని కోరారు.



## ప్రజాపాలనలో నిరసనలపై కేసులా?

### ఓయూ లో నిరసన వ్యక్తం చేసిన బీఆర్ ఎస్వీ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 16... లగచర్ల గ్రామంలో రైతుల అరెస్ట్ దౌర్జన్యమంటూ ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా గత బుధవారం బీఆర్ఎస్వీ చేపట్టిన నిరసనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసినందుకు బీఆర్ఎస్వీ నాయకుల మీద కేసులను పెట్టి%శీ%ది ఇందిరమ్మ ప్రభుత్వం అని టిఆర్ఎస్వి నాయకులు ఆరోపించారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఓయూ పోలీస్ స్టేషన్ ఆవరణలో టిఆర్ఎస్వి నాయకులు నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి నాయకులు మాట్లాడుతూప్రభుత్వ అణిచివేత ధోరణి విడనాడి ప్రజా సమస్యల పరిస్కారానికే ముందుకు వచ్చేంత వరకు విద్యార్థి ఉద్యమపరంపర ఆగదన్నారు. కాగా కేసులు నమోదు అయిన వారిలో బీఆర్ఎస్వి విద్యార్థినాయకులు చటారి దశరథ్, కొంపెల్లి నరేష్, జంగయ్య, నగరం ప్రశాంత్, నాగేందర్, అవినాష్, శ్రీకాంత్, ,శ్రీనునాయక్, రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## ఒంటరి వృద్ధునికి అండగా నిలిచిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

మందమర్రి నవంబర్ 16: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని పాలచెట్టు ప్రాంతానికి చెందిన నిరుపేద వృద్ధుడు తిరుపతి రెడ్డి కేకే5 గనికి వెళ్లే దారిలోని వార సంత ప్రాంతంలో ఒంటరిగా ఉంటున్నాడని స్థానికులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థకు సమాచారం అందించడంతో స్పందించిన సంస్థ సభ్యులు బాధిత వృద్ధునికి అండగా నిలిచారు. శనివారం పాలచెట్టు ప్రాంతంలోని వారసంత స్థలంలో గత నెల రోజులుగా వృద్దుడు ఒంటరిగా చలికి వణుకుతూ ఉంటున్నాడని స్థానికులు ద్వారా ప్రజా సేవా సభ్యులకు సమాచారం అందుకోగా వెంటనే అక్కడికి చేరుకొని బాధిత వృద్ధుడికి సపర్యలు అందించి మంచిర్యాలలో సఖి కేంద్రం అధికారులకు సమాచారం అందించి మంచిర్యాలలోని అనాథ ఆశ్రమానికి తరలించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్ మాట్లాడారు. పట్టణం, పరిసర ప్రాంతాలలో నిరుపేదలు, అభా గ్యులు ఉన్నట్లయితే మా సొసైటీకి సమాచారం అందించాలని వారికి తమ సంస్థ ద్వారా తగిన న్యాయం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్ పటేల్, సభ్యులు జావిద్ పాషా, దిలీప్, చందు లు పాల్గొన్నారు..

## పోగుల లత హత్య పై న్యాయం జరిగేంత వరకు పోరాడుదాం

### సంస్మరణ సభలో ప్రతిన బూనిన ప్రజా సంఘాలు

### లత చిత్ర పటానికి ఘన నివాళి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 16 వరకట్న వేధింపుల హింసతో హత్యకు గురైన పోగుల (సంద) లత మృతి పట్ల సరైన విచారణ జరిగి చట్టపరంగా పూర్తి స్థాయి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేద్దామని శనివారం రేచపల్లి లో జరిగిన పోగుల లత సంస్మరణ సభలో మహిళా సంఘాల, ప్రజా సంఘాల, హక్కుల సంఘాల ప్రతినిధులు ప్రతిన బూనారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన పోగుల లత ఈనెల 8న నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం రేగోజి పేటలో వరకట్న హత్యకు గురైన సంగతి తెలిసిందే... ఆమె పెద్ద కర్మ కార్య క్రమాన్ని శనివారం రేచపల్లి గ్రామంలోని మృతురాలి తల్లిదండ్రులు పోగుల రాజేశం – మల్లేశ్వరి ల గృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మహిళా సంఘాల, ప్రజా సంఘాల, హక్కుల సంఘాల ప్రతినిధులు పోగుల (సంద) లత చిత్ర పటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. మౌనం పాటించి పోగుల (సంద) లత కి జోహార్లు అర్పించారు. హత్య పట్ల పోలీసులు సరైన విచారణ జరిపి చట్టబద్ధంగా సరైన న్యాయం జరిగేంత వరకు కలిసి కట్టుగా అందరం కృషి చేద్దామని నిర్ణయించారు. ప్రత్యేక కమిటి ఏర్పాటు చేసుకొని ప్రాథమిక సమాచారంతో హత్య జరిగిన గ్రామంలో నిజ నిర్ధారణ జరిపి పోలీస్, ఇతర ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వాలకు నివేదిక అందజేయాలని నిర్ణయించారు. ఇక ముందు ఎక్కడ కూడా ఇలాంటి హత్యలు, వరకట్న వేధింపులు, గృహ హింసలు జరుగకుండా ఉండేందుకు హంతకులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పోలీసులను, ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. లత హత్యను ఆత్మహత్య గా చిత్రీకరించిన వారిని, హంతకులకు అండగా ఉన్న దళారీ మాఫియా ను వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, చైతన్య మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ శ్రీ దేవి హొటార్కర్, రాష్ట్ర నాయకురాలు కే.శ్రీదేవి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్గొండ పద్మ, పౌర హక్కుల సంఘం నేతలు పుల్ల సుచరిత, బొడ్డుపల్లి రవి, కడ రాజన్న, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మునిమడుగుల మల్లన్న, దళిత లిబరేషన్ ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రామిల్ల బాపు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గాండ్ల మల్లేశం, నాయకులు గుమ్మడి కొమురయ్య, సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు పెండ్లి మల్లన్న, ఎరుకల రాజన్న, పొన్నం రాజ మల్లయ్య, బాలసాని రాజయ్య, వెల్గొండ లచ్చయ్య, దేవి సత్యం, సమ్మ రాజయ్య, జె.పోచం, బి.సత్యం, ఎ.సారయ్య, గంట సత్యం పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

### -ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలి

### -ఎంపీడీఓ రాజేశ్వర్



మందమర్రి నవంబర్ 16: వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేను మండలంలో పకడ్బందీగా చేపట్టాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ అన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా శనివారం మండలంలోని అందుగులపేట, పులిమడుగు, బొక్కలగుట్ట గ్రామ పంచాయతీలలో చేపట్టిన సర్వేను ఆయన పరిశీలించి ఎన్యుమరేటర్లు చేపట్టిన సర్వే, కుటుంబ సర్వే పత్రాలను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాల్లోని ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వచ్చి సర్వే నిర్వహిస్తారని ప్రతిఒక్కరి వివరాలను నమోదు చేయాలని సూచించారు. గ్రామస్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. నర్సరీల సందర్శన... .మండలంలోని అందుగుల పేట, పులిమడుగు, బొక్కలగుట్ట గ్రామాలలోని నర్సరీలను ఎంపీడీఓ రాజేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీలో మొక్కల పెంపకం పటిష్టంగా చేపట్టి వాటిని సంరక్షిం చాలని, మొక్కలకు నీరు సమృద్ధిగా పట్టించాలని వన సేవక్ లను ఆదేశించారు. మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ నవంబర్ 16 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణములో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి క్రీ'శే" కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని అఖిల భారత నిత్య అన్నదాన సత్రం, మార్గదర్శకులు చిలువేరు కాశీనాథ్ తో కలిసి ఆవిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నారు. తెలంగాణ కోసం తన మంత్రి పదవిని కూడా త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. బాపూజీ త్యాగాలు భవిష్యత్ తరాలకు తెలియాలి అని విలువలకు కట్టుబడిన వ్యక్తిగా జీవితాంతం అదే విలువలతో బతికారని ఆయన సేవలను కొనియాడారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులకు కొండా లక్ష్మణ్ అండగా ఉన్నారనే విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. 1952లో బాపూజీ రూపొందించిన 'సహకార సంఘాలు' దేశంలోనే ప్రప్రథమం కావడం విశేషం అని చేనేత ఉత్పత్తుల క్రయ విక్రయాల కోసం 1952లో 'హైకో'ను ఏర్పాటు చేశారు అని ఇతర వృత్తుల వారిని కూడా సహకార రంగ పరిధిలోకి తెచ్చారు అని ఆయన అన్నారు. తెలంగాణ పీపుల్స్ పార్టీ స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటుతూ వచ్చారు అని తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఆయన నివాసం 'జలదృశ్యం' లోనే పురుడు పోసుకుంది అని ఆయన పేర్కొన్నారు. అనంతరం దేవరకొండ పద్మశాలి సంఘం వారు ఎమ్మెల్యే బాలు నాయకులు శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లీ నర్సింహా, అఖిల భారత సంఘం అధ్యక్షులు కండగట్ల స్వామి, భద్రాచలం పద్మశాలి అన్నసత్రం అధ్యక్షులు బోసిక యాదగిరి, పద్మశాలి అధ్యక్షులు శిరందాస్ కృష్ణయ్య, కార్యదర్శి పగడిమర్రి రాఘు రాములు, కోశాధికారి పూలిజాల శ్రీనివాస్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కొంద్ర శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు తిపర్తి రుక్మా రెడ్డి, హన్మంతు వెంకటేష్ గౌడ్, చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు పులిపాటి నర్సింహా, వనం చంద్రమౌళి, అలె యాదయ్య, వనం జగదీష్, శ్రీనివాసులు, పున్న శైలజ, పుష్పాలత, ముషినీ అంజన్ ,గాజుల ఆంజనేయులు, కౌన్సిలర్ లు పులిజాల లక్ష్మి శ్రీనివాస్, గాజుల మురళీ, పున్న అమరావతి శ్రీనివాస్, పున్నబోయన భూదేవి సైదులు, గడ్డం వెంకటయ్య, యువ నాయకులు సుభాష్ నాయక్, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయ పేరెంట్స్ కమిటీ మెంబర్ గా కాయితి శంకర్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 16:

చొప్పదండి నవోదయ విద్యాలయంలో శనివారం ప్రిన్సిపాల్ మంగతాయారు అధ్యక్షతన పేరెంట్స్ కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ మెంబర్ ఎన్నికలు నిర్వహించగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్ ను పేరెంట్స్ కమిటీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాయితి శంకర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికైన శంకర్ ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పేరెంట్స్ అభినందించారు.



## ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. కాశీ కు ఎమ్మెస్ ఎఫ్ నాయకుల అభినందన ఉస్మానియా

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 16.... యూనివర్సిటీ, ఆర్ట్స్ కళాశాల చరిత్రలో ప్రిన్సిపల్ గా నియమితులైన మొట్ట మొదటి మాదిగ ప్రొఫెసర్ సి.కాశీం ను వారి ఆఫీసులో కలిసి పూలబొకే శాలువాతో ఎమ్మెస్ ఎఫ్ నాయకులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం జరిగిన పోరాటంలో మొదటి నుండి ప్రధాన వక్తగా, మేధావిగా భాగస్వామ్యమై మాదిగ మరియు ఉప కులాల విద్యార్థులు, యువకులు, ప్రజలను ప్రొఫెసర్ కాసిం చైతన్యపరిచారాని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, తెలంగాణ నాయి బ్రాహ్మణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల రవికుమార్, ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జనపాల మహేష్ మాదిగ, రాష్ట్ర నాయకులు యడవెల్లి అజయ్ మాదిగ, వంశీ మాదిగ, ఓయూ నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్ మాదిగ, కూర్పాటి ఆంజనేయులు మాదిగ ,ఎర్రుపల విజయ్ మాదిగ, సంపంగి నాగరాజు మాదిగ, సురేష్ మాదిగ, నవీన్ మాదిగ, శ్రీను, వెంకట్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా సభ్యత్వ నమోదు

### తీరును పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 16... తెలుగుదేశం పార్టీ సభ్యత్వం సందర్భాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గంలో సభ్యత్వం జరుగుతున్న తీరుని పరిశీలించేందుకు బక్కని నరసింహులు శనివారం సికింద్రాబాద్ నియోజకవర్గానికి చేరుకున్నారు. తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు షాద్ నగర్ మాజీ ఎంఎల్ ఏ, తెదేపా తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కని నర్సింహులు శనివారం పర్యటించారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ లోని సీనియర్ నాయకుడు వల్లారపు శ్రీనివాస్ ఇంటికి విచ్చేసి నియోజకవర్గంలోని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా మీడియా సమావేశ%శీ% లో మాట్లాడారు. హైదరాబాదును అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి వి క్రిష్ణ, చిరంజీవి రాజు, శేషిరేఖ, కట్టా రాములు పాల్గొన్నారు.



## నిరు పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

### -కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ -

మందమర్రి నవంబర్ 16: వార్త మిర్రర్ ప్రతినిధి ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నివాసములో బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు వైద్య సహాయం అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కడారి జీవన్ కుమార్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్, నాయకులు మంకు రమేష్, బూడిద శంకర్, మహంత్ అర్జున్ కుమార్, బుర్ర ఆంజనేయులు గౌడ్, రాయభారపు కిరణ్, లు పాల్గొన్నారు.

# 7 వేల కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ లు,రియంబర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయాలి

## ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టిన బీసీ సంఘం నాయకులు

దేవరకొండ నవంబర్ 16 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు,రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు స్థానిక బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ 7వేల కోట్ల తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చాలా సంక్షేమ హాస్టల్లో నిత్యవసర ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని అద్దె భవనాల్లో ఉన్నటువంటి హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ వలన విద్యార్థులకు ఇబ్బంది కరం ప్రైవేట్ కళాశాలలో యాజమాన్లు కాలేజీలు నడపలేని పరిస్థితి ఏర్పడుతుంది. సామాన్యులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. తక్షణమే ప్రభుత్వం పెండింగ్ ఫీజుల్లో విడుదల చేస్తూ



న్యాయం చేయాలని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి, డాక్టర్ ఏకుల రాజారావు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్, కూరెళ్ళ కృష్ణాచారి, తూటపల్లి శీను,కొండ లలిత, జిల్లా రాములు, రాస మల్ల నాగయ్య ముదిరాజ్, కలగోని రమేష్ గౌడ్, లింగంపల్లి మధు, రెడ్డి కోటేష్, అంజి, ప్రైవేట్ కాలేజీ యజమానాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దుగ్యాల ఆదర్శ పాఠశాల వెళ్లే రోడ్డును మరమ్మత్తులు చేయించాలి

పీ. ఏ.పల్లి నవంబర్ 16 వార్త మిర్రర్ :

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పీ.ఏ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో దుగ్యాల ఆదర్శ పాఠశాల వెళ్లే రోడ్డును ఎస్ఎఫ్ఐ మండల కమిటీ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా పరిశీలన వచ్చినటువంటి ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ. పాఠశాల వెళ్లే విద్యార్థిని విద్యార్థులు రోడ్డు దుస్థితి వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పాఠశాలకు వచ్చేటటువంటి విద్యార్థులు ఆటో,బస్సు, బైక్ రవాణా సౌకర్యం ద్వారా రావడం జరుగుతుంది రోడ్డు గుంతలగా మారి కంకర తేలడంతో పాఠశాలకు ఆఫ్ కిలోమీటర్ దూరంలో దించడం వలన కాలినడక చేయాల్సిన పరిస్థితి నెలకొందని అదేవిధంగా పాఠశాలకు వెళ్లేటప్పుడు విద్యార్థులు నడుస్తున్నటువంటి సందర్భంలో ముందల ఉన్నటువంటి వాహనాలు దుమ్ము ధూళి కంకర తాకి ఇబ్బందులు గాయాల పాలవుతు న్నారని అన్నారు.రోడ్డు వేసి సమయంలో సదర్ కాంటాక్ట్ ప్రమాణాలు పాటించక పోవడం వలనే రోడ్డు వేసిన కొంతకాలానికే త్వరగా పాడైందని అన్నారు అదేవిధంగా వర్షం వస్తే పాఠశాలకు వెళ్లాలంటే కూడా రాకపోకలు బంద్ అయినటువంటి సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు తక్షణమే విద్యార్థుల సమస్యలు తగిన అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేయాలని వారు అన్నారు.లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం





చేసామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బియ్యపల్లి మండల కార్యదర్శి దున్న రవి,జెల్లల ఇద్దరాములు,పొట్ల రాకేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారీ ఐలయ్య డిమాండ్

నిడమానూరు నవంబర్ 16 వార్త మిర్రర్ :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారీ ఐలయ్య పిలుపునిచ్చారు.శని వారం నాడు నిడమనూరు మండల కేంద్రంలో మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగిన సిపిఎం మండల 8వ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు పంట పెట్టుబడి కింద ఇస్తున్న రైతుబంధు పథకాన్ని అమలు చేస్తూ మరణించిన రైతులందరికీ ఉచిత బీమా సౌకర్యం గత ప్రభుత్వం ఆదుకునే వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను అమలు చేయడంలో ఘోర వైఫల్యం చెందారని విమర్శించారు అటు పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల జరిగి సంవత్సరం కావస్తున్న నేటికీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా నిత్యాసరోస్తుల ధరలు పెంచి ప్రజల పైన ఆర్థిక భారాలు మోపారని వాటికి వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా నేడు పండించిన పంటకు కొనుగోలు చేయడంలో రైతు నాదుకోవడంలో నిర్లక్ష్యం తగదని అతివృష్టి అనావృష్టితో రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని వర్షంలో నష్టపోయిన పంటతో ఆర్థిక ఇబ్బందులు పడుతూ ఉన్న పండించిన పంటను సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేస్తే కొన్ని బాధలు తీరుతాయని ఆశించిన రైతాంగం విషయములో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు ప్రపంచ మార్కెట్లో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పడిపోయినా భారత దేశంలో వాటిని తగ్గించకుండా ప్రధానమంత్రి మోడీ నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో సాగు తాగునీరు అందించడంలో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం





చేశాయని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం అవుతున్న పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల్ని ప్రణాళిక బద్ధంగా బడ్జెట్లో నిధులు కేటాయించి ప్రాజెక్టులు పూర్తి చేయాలని లేనిచో ప్రజలతో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.15 మందితో మండల కమిటీ ఎన్నికై తిరిగి రెండోసారి కార్యదర్శిగా కందుకూరి కోటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

మండల కమిటీ సభ్యుల కోమండ్ల గురవయ్య నల్లబోతు సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ మాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శీను మండల కార్యదర్శి కందుకూరి కోటేషు సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ డివిజన్ కార్యదర్శి రమేష్, త్రిపురారం మండల కార్యదర్శి దైద శ్రీను .మండల నాయకులు మణికంటి చంద్రశేఖర్. .కొంచెం శేఖర్.ఫాలోజు సుదర్శన్ .మెరుగు రాములు.ముత్యాల కేశవులు .కొండేటి సామంతు.ఇంజమూరు శివకృష్ణ కొట్టేపాక అంజయ్య.తోటపల్లి నారాయణ .కొండేటి అరుణ.రామరాజు యశోద పాల్గొన్నారు



## తండ్రిని పోషించని కొడుకులపై కేసు నమోదు సబ్ కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ, నవంబర్ 16:-( వార్త మిర్రర్) వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పోషణ చూసుకోక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు కేసు నమోదు చేస్తామని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ హెచ్చరించారు. శనివారం సబ్ కలెక్టరేట్ కు వచ్చిన దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామపంచాయతీ పరిధిలోని పార్తునాయక్ తండాకు చెందిన ధనవత్ మాల్యా తన ఐదుగురు కుమారులు తనను పోషించడం లేదని చెప్పేందుకు వచ్చిన వృధ్ధుడిని చూసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనకున్న 6 ఎకరాల వ్యవసాయ భూమిని కొడుకులు పంచుకొని వ్యవసాయం చేసుకుంటున్నారని, తన భార్య ఏడాది క్రితం చనిపోయిందని తెలిపారు. అప్పటి నుంచి తన పోషణ చూసుకోవడం లేదని గతంలో ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అప్పటి ఆర్డిఓ తన పోషణకు ప్రతి కొడుకు నెలకు 1,500 రూపాయలు ఇవ్వాలని అదేశించారని అయిన ఇప్పటి వరకు పోషణ భత్యం ఇవ్వటం లేదన్నారు. ఇప్పటి వరకు 9 సార్లు ఆఫీస్ కు రావటంపై సబ్ కలెక్టర్ స్పందించారు. పోషణ భత్యం ఇవ్వని కుమారులపై కేసు నమోదు చూసేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.



# పేదవారికి అండగా సుఖినోభవంతు ట్రస్ట్

## సేవే లక్ష్యం-సేవే మార్గం ట్రస్ట్ మోటో

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్16:పేదవారికి అండగా సుఖినోభవంతు ట్రస్ట్,సేవే లక్ష్యం సేవే మార్గంగా సేవా కార్యక్రమాలు చేపడుతుందని ట్రస్ట్ చైర్మన్ రత్నప్రభ తెలిపారు. సుఖినోభవంతు సేవే లక్ష్యం సేవే మార్గం,ట్రస్ట్ చైర్మన్ రత్నప్రభ,ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో శనివారం కాప్రా మండల్ ఈశ్వరిపురి కాలనీలో కుట్టు మిషిన్,బ్లాంకెట్స్ పంపిణీ చేశారు.పేద మహిళలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్టు విషయం తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు నవ్యకి కుట్టు మిషన్ పంపిణీ చేశారు.చలికాలం లో రోడ్డుమీద నివసిస్తున్న వారికి,భిక్షాటనచేస్తున్న వందమందికి బ్లాంకెట్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రత్నాప్రభ,మాజీ కార్పొరేటర్ పావని, వెంకటరమణ, సునీత, వంజరి ప్రవీణ్ కరిపే,మాధవి,హారిక,సింగం రాజు,ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ స్వార్థం లేకుండా మంచి, చెడులను ఎత్తిచూపి సమాజ శ్రేయస్సు కోరుకునేది పాత్రికేయులే

### స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్ )జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ సామాజిక చైతన్యం కోసం సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపిస్తూ నిష్పక్షపాతంగా పనిచేస్తూ నిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజల అవసరాలను ప్రభుత్వ విధానాలను ఏ స్వార్థం లేకుండా మంచి చెడులను ఎత్తిచూపి సమాజ శ్రేయస్సు కోరుకునే పాత్రికేయ మిత్రులందరికీ జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



## సంస్థాన్ నారాయణపూర్ లో భక్తిశ్రద్ధలతో కంఠమహేశ్వర స్వామి బోనాలు

### గ్రామ ప్రధాన వీధులగుండా మహిళల బోనాల ఊరేగింపు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గౌడ కులస్తుల అధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ హంత మహేశ్వర స్వామి (కాటమయ్య) బోనాలను ఘనంగా నిర్వహించారు శనివారం ఉదయం ఆలయంలో గౌడ సంఘం నాయకులు స్వామివారికి అభిషేకాలు, హారతి, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం గ్రామంలోని ప్రధాన వీధులగుండా డప్పుల దరువులు, పోతరాజు విన్యాసాలు, యువకుల ఆటపాటలతో మహిళలు బోనాలను ఊరేగించి ఆలయంలో నైవేద్యాన్ని సమర్పించారు మొక్కులు చెల్లించుకున్నారు పాడి పంటలతో చల్లగా ఉండాలని ఆలయంలో పూజలు జరిపారు ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, గౌడ సంఘం నాయకులు పాలకుల గిరి గౌడ్, మోగుదాల సత్తయ్య, బద్దం యాదయ్య, పాలకుర్ల యాదయ్య ( సూర్య) నీళ్ల లింగస్వామి గౌడ్, నీళ్ల శ్రీధర్ గౌడ్, రిపోర్టర్ కొండ శ్రీకాంత్, పాలకూర సతీష్ గౌడ్, ఆలయ చైర్మన్ రాపర్తి కరుణాకర్ గౌడ్, ఇస్తారి గౌడ్, గౌడ సంఘం నాయకులు గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## మానవత్వం చాటుకున్న ద్వారక క్రైమ్ పోలీస్ ఆటో డ్రైవర్ కు అభినందించిన ద్వారకా పోలీస్

విశాఖపట్నం వార్త మిర్రర్ గోపాలపట్నం నుంచి సీతమ్మధార ఒక మహిళ ఉద్యోగ రీత్యా ద్విచక్ర వాహనంపై వెళుతున్న సమయంలో ఎన్ఏడి సమీపంలో తన వద్ద ఉన్న బ్యాగు జారవిడచడం జరిగింది. ఆ మహిళ సీతమ్మధార తన పని చేసే ఆఫీసు వద్దకు చేరుకొనగా అప్పటికే తన బ్యాగు మార్గమధ్యంలో జార విడిచిందని తెలుసుకొని 112 డయల్ చేసి ఆ బ్యాగులో విలువైన లాప్టాప్ తో పాటుగా తన ఆఫీసుకు సంబంధించి విలువైన డాక్యుమెంట్స్ కూడా ఉన్నాయని పోలీసులకు తెలిపారు. ఈ మేరకు ద్వారక క్రైమ్ పోలీస్ స్పందించి క్రైమ్ ఎస్సై రాజు ఆదేశాల మేరకు ఏఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ ఎం.సాధన విచారణ చేపట్టుగా గోపాలపట్నం నుంచి చంద్ర నగర్ వెళ్తున్న ఒక ఆటో డ్రైవర్ కు దొరికిందని తెలుసుకొని ఆటో డ్రైవర్ అదే సమయంలో మానవతా దృక్పథంతో బ్యాగ్ తో పాటుగా లాప్టాప్ ని కూడా ద్వారక పోలీసులకు అప్పజెప్పడం జరిగింది. ద్వారకా పోలీస్ బ్యాగ్ పోగొట్టుకున్న మహిళలకు పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఆమెకు లాప్టాప్ తో పాటుగా విలువైన వస్తువులను కూడా ద్వారక పోలీసులు అందించారు.ఈ మేరకు ఆటో డ్రైవర్ ను ఏఎస్ఐ సత్యనారాయణ, ఏ ఎస్ ఐ డి. అరుణ కుమారి, హెడ్ కానిస్టేబుల్ ఎన్ సాధన అభినందించారు.



## గాజువాక శ్రీ కన్య థియేటర్ ప్రాంతంలోదాడులు

విశాఖపట్నం వార్త మిర్రర్

ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూప రింటెండెంట్ ఆర్ ప్రసాద్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సూప రింటెండెంట్ ఈశ్వరరావు ఆధ్వర్యంలో గాజువాక శ్రీ కన్య థియేటర్ ప్రాంతంలో దాడులు.డిఫెన్సు లిక్కర్ ను గెంబలి శేఖర్ అనే వ్యక్తి వద్ద నుండి (750 ) 58 డిఫెన్సు లిక్కర్ బాటిల్స్ ను స్వాదినం.గేంబలి శేఖర్ అనే వ్యక్తి అక్రమంగా డిఫెన్సు లిక్కర్ ను నిల్వవుంచు కోవడంతో 58 డిఫెన్సు మద్యం బాటిల్స్ ను స్వాదినం.



## వైష్ణవి ఎంక్లేవ్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 16:వైష్ణవి ఎంక్లేవ్ కాల్ మీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఏఎస్ రావు నగర్ లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.8 సంవత్సరాల క్రితం శంకుస్థాపన జరిగి ప్రారంభోత్సవానికి నోచుకోని థీమ్ పార్క్ ప్రారంభించాలని కోరారు.నిధులు సాంక్షన్ అయిన అభివృద్ధికి నోచుకోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించాలని కోరారు.కాలనీలోని ప్రధాన రహదారులు,అంతర్గత రోడ్ల పునర్నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.అదేవిధంగా డి మార్ట్ నుండి వాసవి శివనగర్ వరకు 60 ఫీట్ల రోడ్డును అభివృద్ధి చేయాలన్నారు.వైష్ణవి ఎంక్లేవ్ నుండి ఒక్ వ్యాలి స్కూల్ (అంజన క్లాసిక్ జంక్షన్) వరకు సీసీ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేలు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించారు.ప్రాధాన్యత క్రమంలో వైష్ణవి ఎంక్లేవ్ లో యుద్ధ ప్రాతిపదికన రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు.వాటికి కావలసిన ప్రక్రియను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమైక్య ప్రతినిధి ఏంపల్లి పద్మారెడ్డి,వైష్ణవి ఎంక్లేవ్ అధ్యక్షుడు గంప కృష్ణ,కాలనీ కమిటీ సభ్యులు గంగ ఈశ్వరయ్య,ఆది విష్ణుమూర్తి,సుమంత్ ముప్పా, కార్తీక్,సంతోష్ రెడ్డి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## సంస్థాన్ లో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి (కాటమయ్య) బోనాల సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు శ్రీ శ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు వీరితో పాటు మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీ గుప్త ఉమాదేవి, పాలకూర యాదయ్య గౌడ్ ( సూర్య) డాక్టర్ మాధగోని వెంకటేష్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు ఆలయంలో గౌడ సంఘం నాయకులు స్వామివారికి అభిషేకాలు, హారతి, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాలకుల గిరి గౌడ్, మోగుదాల సత్తయ్య, ఆలయ కమిటీ చైర్మన్ రాపర్తి కరుణాకర్ గౌడ్, బద్దం యాదయ్య, నీళ్ల లింగస్వామి గౌడ్, నీళ్ల శ్రీధర్ గౌడ్, రిపోర్టర్ కొండ శ్రీకాంత్, పాలకూర సతీష్ గౌడ్, ఇస్తారి గౌడ్, గౌడ సంఘం నాయకులు గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు